www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 130 | శనివారం | 08, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలించేలా

# బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు

- వరంగల్‌లో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ ...
- నిర్ణయించిన బిఆర్ఎస్ అధినేత కేసీఆర్
- తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు కంకణ బద్ధులమై మరింతగా పోరాడుదాం...
- బిఆర్ ఎస్ తెలంగాణ సమాజ రాజకీయ అస్తిత్వ పార్టీ ..
- తెలంగాణ ప్రజల గుండెల్లో నెలువైన తెలంగాణ పార్టీ ..
- తెలంగాణకు రక్షణ కవచం బిఆర్ఎస్
- రజతోత్సవ వేడుకల్లో తెలంగాణ సమాజమంతా భాగస్వాములే
- తెలంగాణ సమాజం గర్వించేలా వేడుకలు
- బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉద్ఘాటన

హైదరాబాద్,మార్చి 07(వార్త వేదిక సూర్య):

తెలంగాణ ప్రజల ఆకాంక్షలను మొదటినుండీ కాపాడుకుంటూ వస్తున్న బిఆర్ఎస్ పార్టీయే తెలంగాణ సమాజానికి రక్షణ కవచం అని, ఈ విషయం గత పద్నాలుగు నెల్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ద్వారా మరోసారి స్పష్టమైందని,, అందుకు తెలంగాణ సమాజంలో రాష్ట్ర ప్రభుత్వం పట్ల ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి అనిశ్చితే నిదర్శనమని బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ పునరుద్ఘాటించారు.

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 27 ఏప్రిల్ తేదీకి 25 ఏండ్లు కావస్తున్న నేపథ్యంలో నిర్వహించే రజతోత్సవ వేడుకల్లో భాగంగా.. వరంగల్ జిల్లాలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని అధినేత కేసీఆర్ నిర్ణయించారు. ఈమేరకు వరంగల్ సమీపంలో విశాలమైన అనువైన ప్రదేశాలను పరిశీలించి త్వరలో సభా వేదిక స్థలాన్ని నిర్ణయించనున్నట్టు కేసీఆర్ తెలిపారు. ఈ మేరకు ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం నాడు జరిగిన కీలక సమావేశంలో ఇందుకు సంబంధించి సుధీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా కేసీఆర్ గారు మాట్లాడుతూ.... దశాబ్దాల పాటు పోరాటాలు నడిపి ఎన్నో త్యాగాలతో తెలంగాణను సాధించుకున్నామని, అనంతరం పదేండ్ల పాటు ఎంతో అప్రమత్తతో తెలంగాణ స్వరాష్ట్రంలో పాలనను దేశానికే ఆదర్శంగా నిలుపుకున్నామని, అంతటి గొప్ప ప్రగతిని సాధించిన తెలంగాణ సమాజం ఇవ్వాల కష్టాల్లో వుందన్నారు.

ఇటువంటి సందర్భంలో నిర్వహించుకుంటున్న రజతోత్సవ వేడుకలు, కేవలం బిఆర్ఎస్ పార్టీకే పరిమితం కాదని యావత్ తెలంగాణ సమాజానికి అందులో భాగస్వామ్యం వుందని స్పష్టం చేశారు. "బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలు మిగతా 2లో..

# మా పైసలు.. మాగ్గావాలె!

- ఆర్థికమంత్రి భట్టిని నిలదీసిన ఉద్యోగ సంఘాలు
- పెండింగ్‌లో 8 వేల కోట్ల ఉద్యోగుల బిల్లులు
- 20శాతం కమిషను తీసుకుంటున్నారని ఆరోపణ
- ఖజానా వట్టిపోయిన రేవంత్ సర్కార్
- ఏప్రిల్ నుంచి నెలకు 500 కోట్ల చొప్పున పెండింగ్ బిల్లులను క్లియర్‌చేస్తా
- ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క
- సచివాలయంలో కాంట్రాక్టర్ల ధర్నా..
- భట్టి విక్రమార్కకు వ్యతిరేకంగా నినాదాలు
- రేవంత్ సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు
- 25న అసెంబ్లీని ముట్టడిస్తాం
- తెలంగాణ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్
- కాంట్రాక్టర్లందరి బిల్లులు 500 కోట్లు -
- బిల్లులు చెల్లించుకుంటే ఆత్మహత్యలే శరణ్యం
- రోడ్డెక్కిన సివిల్ కాంట్రాక్టర్లు




హైదరాబాద్,మార్చి 07(వార్త వేదిక సూర్య):

సంక్షేమ కార్యక్రమాలకు నిధుల కొరత లేదని.. ఎన్ని వందలు, వేల కోట్ల రూపాయలయినా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామంటూ వేదికలు, ప్రెస్‌మీట్లలో ప్రగల్భాలు పలికే తెలంగాణ సర్కారు వద్ద.. ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులకూ దిక్కులేదని స్పష్టమైన వైనమిది. అత్యవసర బిల్లులు, మెడికల్ బిల్లులకూ దిక్కులేని దయనీయంపై ఉద్యోగ సంఘాలు, సాక్షాత్తూ ఆర్థిక మంత్రి భట్టి సమక్షంలోనే విరుచుకుపడిన తీరు.. సర్కారు వద్ద 8 వేల కోట్లు కూడా లేవన్న నిజాన్ని బట్టబయలు చేసింది. మా పైసలు మాగ్గావాలె.. మా పైసలు మాకియ్యమంటే 20 శాతం కమిషన్లు అడుగుదున్నారు. మేం కమిషన్లు ఇయ్యం. వెంటనే మా పెండింగ్ బిల్లులు చెల్లించండి అంటూ హెచ్చరికలు జారీ చేసిన వైనం రాష్ట్ర మిగతా 2లో..

# క్యాబినెట్లో సీఎం ఎదుటే మంత్రుల పంచాయితీ

- బిజెపి శాసనసభాక్ష నేత మహేశ్వర్ రెడ్డి



హైదరాబాద్,మార్చి 07(వార్త వేదిక సూర్య):

నిన్న కేబినెట్ సమావేశంలో ఒక మంత్రికి ముఖ్యమంత్రికి గొడవ జరిగింది. అలాగే ఒక సీనియర్ మంత్రికి ఇంకో మంత్రికి కూడా వాగ్వాదం జరిగింది. వీళ్లకి ఇరిగేషన్ ప్రాజెక్ట్ కి సంబంధించి ఫండ్స్ అలొకేషన్ విషయంలో గొడవ జరిగింది. నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని వేగంగా పూర్తి చేయాలని రూ.1000 కోట్ల అలోకేట్ చేయాలని ముఖ్యమంత్రి ప్రతిపాదిస్తే దానికి ముఖ్యమంత్రినే వ్యతిరేకించారు. ఎన్నో పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులు ఉన్నాయని.. అన్ని కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు తీసుకుపోతే ఎలా అని సీఎం రేవంత్ రెడ్డికి ఇరిగేషన్ మంత్రికి వాగ్వాదం జరిగింది. ముఖ్యంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి గత కేబినెట్ మీటింగ్లో ఉదండపూర్ రిజర్వాయర్ ఎస్టిమేషన్ ను రూ.430 కోట్ల నుండి రూ.1150 కోట్లకి రివైజ్డ్ ఎస్టిమేషన్ వేయించుకున్నాడు.

# పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది..

- బ్యాంకు రుణాలను పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలి..
- రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిప్పుకోకుండా ఒకే ధరఖాస్తుతో మంజూరు చేయాలి
- తెలంగాణ ఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి






హైదరాబాద్,మార్చి 07(వార్త వేదిక సూర్య):

పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఐఐసి చైర్ పర్సన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దండుమల్కాపురం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో పారిశ్రామిక వేత్తలకు బ్యాంకు రుణాల మంజూరు పట్ల ఏర్పాటు చేసిన అవగాహన సదస్సును చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి శుక్రవారం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. పారిశ్రామిక వేత్తలకు బ్యాంకు ద్వారా మంజూరు చేసిన సుమారు రూ. 103 కోట్ల రుణాల చెక్కులను బ్యాంకు రాష్ట్ర అధికారులతో కలిసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా పారిశ్రామికవేత్తలకు, బ్యాంకు మహిళా సిబ్బందికి చైర్మన్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బ్యాంకు అధికారులు, మహిళ ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డిని సన్మానించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ మహిళలు ప్రస్తుతం అన్ని రంగాలలో రాణిస్తున్నారని, వ్యాపార పరంగా ఆర్థికపరంగా నే కాకుండా అన్ని రకాల వాహనాలతో పాటు విమానాలను సైతం నడిపిస్తున్నారని, అందుకు అందుకు పురుషులు కూడా ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మహిళ సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. బ్యాంకులో రుణాల కోసం రుణ గ్రహీతలను బ్యాంకుల చుట్టూ తిప్పుకోకుండా ఒకే ప్రొఫార్మాలో రుణాలు ఇచ్చే విధంగా సులభతరం చేయాలన్నారు. చదువుకున్న నిరుద్యోగులు ఉద్యోగుల కోసమే ఎదురు చూడకుండా ప్రభుత్వ ప్రోత్సాహం బ్యాంకుల సహకారంతో పరిశ్రమలను ఏర్పాటు చేసి తాము ఉపాధి పొందడమే కాకుండా మరికొంతమంది స్థానికులకు ఉపాధి కల్పించాలని నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. ఇండస్ట్రియల్ పార్కులో ఏర్పాటు చేసే మిగతా 2లో..

## ఉద్యోగులు బకాయిల కోసం

# తిరగాల్సిన పనిలేదు

- పదివేల కోట్ల పెండింగ్ బిల్స్ క్లియర్ చేశాం
- ఏప్రిల్ నుంచి ఉద్యోగుల బకాయిలు లేకుండా చూస్తాం.
- ఇప్పటివరకు ఉన్న పాత బకాయిలను ఏప్రిల్ నుంచి ప్రాధాన్యత క్రమంలో చెల్లిస్తాం
- ఉద్యోగుల జేఏసీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్,మార్చి 07(వార్త వేదిక సూర్య):

ప్రభుత్వ ఉద్యోగులు వారి బకాయిల కోసం తిరగాల్సిన పనిలేదని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పదివేల కోట్ల బకాయిలను చెల్లించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సచివాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

దశాబ్దాలుగా పనిచేసిన ఉద్యోగులు దాచుకున్న డబ్బు కోసం పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను అర్థం చేసుకొని ఒక నిర్ణయం తీసుకున్నామన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన ఐదు వేల కోట్ల బిల్స్ పెండింగ్లో పెట్టి వెళ్లిందని, గత 14 నెలల కాలంలో కొంత బకాయిలు జమ అయ్యాయని వివరించారు. పాత, కొత్త పెండింగ్ బిల్స్ 10,000 కోట్లు తమ ప్రభుత్వం క్లియర్ చేసిందని తెలిపారు. మరో ఎనిమిది వేల కోట్ల బకాయిలు మిగిలి ఉన్నాయి అని వివరించారు. ఏప్రిల్ మాసం నుంచి ఎలాంటి బకాయిలు లేకుండా చూస్తామని, అట్లాగే దానితోపాటు ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న 8,000 కోట్ల పాత బకాయిలు రానున్న ఏప్రిల్ నుంచి ప్రాధాన్యత క్రమంలో ప్రతినెల 500 నుంచి 600 కోట్ల వరకు ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్స్ క్లియర్ చేస్తామన్నారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన మిగతా 2లో..

# ఐఐటీ హైదరాబాద్‌తో బొగ్గు, గనుల శాఖ ఒప్పందం

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో ఎంఓయూ



హైదరాబాద్,మార్చి 07(వార్త వేదిక సూర్య):

ఐఐటీ హైదరాబాద్‌లో రూ.98 కోట్లతో బొగ్గు, గనుల శాఖ ఒప్పందం కుదుర్చుకుంది. సెంటర్ ఆఫ్ క్లీన్ కోల్ ఎనర్జీ అండ్ నెట్ జీరో పేరుతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కోలిండియా, ఐఐటి హైదరాబాద్ మధ్య ఒప్పందం కుదిరింది. బొగ్గు రంగంలో సంస్కరణలు తీసుకొచ్చి పరిశోధనలకు పెద్దపీట వేసేందుకు, సెంట్రల్ మైన్ ప్లానింగ్ అండ్ డిజైన్ ఇనిస్టిట్యూట్ లిమిటెడ్ కింద స్వతంత్ర ఆర్ అండ్ డి వ్యవస్థను ఏర్పాటు చేయాలనేది కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆలోచన. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. దేశంలో బొగ్గు ప్రాధాన్యత పెరుగుతూ వస్తోంది. అన్ని రంగాల్లో, భారత దేశ అభివృద్ధిలో బొగ్గు కీలక పాత్ర పోషిస్తోంది. 72 శాతం విద్యుత్ మన దేశంలో బొగ్గు ద్వారానే ఉత్పత్తి చేసుకుంటున్నాం. స్టీలు, సిమెంట్, అల్యూమినియం, పేపర్, టెక్స్ టైల్, హెవీ ఇండస్ట్రీ రంగాల్లో బొగ్గు కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. బొగ్గు ఉత్పత్తిలో భారత దేశం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉంది. బొగ్గు వినియోగంలో ప్రపంచంలోనే తొలి స్థానంలో ఉంది.

బొగ్గు నిల్వల విషయానికొస్తే 5వ స్థానంలో ఉంది. కోలిండియా ప్రపంచంలోనే నంబర్ వన్ కంపెనీ. బొగ్గు ఉత్పత్తి ద్వారా అనేక రాష్ట్రాల్లో రెవెన్యూ అందజేస్తున్నాం. రైల్వే శాఖలో బొగ్గు రవాణా ద్వారా 50 శాతం ఆదాయం సమకూరుతోంది. క్లీన్ కోల్ ఎనర్జీ, నెట్ జీరో కర్బన ఉద్గారాలు లక్ష్యంగా సరికొత్త సాంకేతికత అభివృద్ధి చేసేందుకు సెంట్రల్ మైన్ ప్లానింగ్ డిజైన్ ఇన్ స్టిట్యూట్ ద్వారా పరిశోధన పెంచాలని నిర్ణయం తీసుకున్నాం. ఇందులో భాగంగా నేషనల్ సెంటర్ ఫర్ కోల్ అండ్ ఎనర్జీ రీసెర్చ్ ను ఏర్పాటు చేశాం. మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

### తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలించేలా
## బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్మించుకున్న రాజకీయ అస్తిత్వ పార్టీ. ఇది తెలంగాణ ప్రజల పార్టీ... ప్రజలు బిఆర్ఎస్‌ను తెలంగాణ పార్టీగా తమ సొంత ఇంటి పార్టీగా భావిస్తారు. ప్రజలు ఇవాళ అనేక కష్టాల్లో ఉన్నారు. వారి రక్షణ బిఆర్ఎస్ పార్టీనే అని నమ్ముతున్నారు." అని తెలిపారు. కాంగ్రెస్ ఆశపెట్టిన గ్యారెంటీలను వాగ్దానాలను నమ్మిన ప్రజలు ఇవాళ రాష్ట్ర ప్రభుత్వ నిజ స్వరూపాన్ని తెలుసుకున్నారని, ఇక ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బి ఆర్ ఎస్ కు బ్రహ్మరథం పట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కేసీఆర్ అన్నారు. ఈ సందర్భంగా వరంగల్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభకు లక్షలాదిగా ప్రజలు తరలివస్తారని సమావేశంలో ఆశాభావం వ్యక్తమైంది. కాగా .... బహిరంగ సభ సన్నాహక సమావేశాలను నియోజక వర్గాల వారీగా నిర్వహించాలని అందుకు త్వరలో కమిటీలను వేయనున్నట్లు కేసీఆర్ తెలిపారు. వరంగల్ బహిరంగ సభ అనంతరం...పార్టీని గ్రామ స్థాయినుంచి రాష్ట్ర స్థాయి వరకు సంస్థాగతంగా పటిష్ట పరచి , ఆ దిశగా కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఆ తర్వాత... నూతన కమిటీల బాధ్యులతో... ప్రతినిధుల సభను ఏర్పాటు చేయనున్నట్లు అధినేత తెలిపారు. కాగా....పార్టీలో యువత, మహిళా భాగస్వామ్యం పెంచాలని నిర్ణయం తీసుకున్నారు.

రాష్ట్రంతో పాటు, దేశంలో నడుస్తున్న వర్తమాన రాజకీయ పరిస్థితులపై సమావేశంలో సుదీర్ఘ చర్చ జరిగింది. అందుకనుగుణంగా పార్టీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన వ్యూహాలు అమలుచేయాల్సిన రాజకీయ ఎత్తుగడల పై లోతైన చర్చ జరిగింది. గత ఒడిదుడుకులను అనుభవాలను పరిగణలోకి తీసుకుని వాటిని విశ్లేషిస్తూ, వర్తమానానికి అన్వయించుకుంటూ భవిష్యత్తు కు బాటలు వేసుకునే విధంగా కార్యాచరణను అమలు పరచాలని సమావేశంలో నిర్ణయించారు. కేంద్రంలో ఏపార్టీ ప్రభుత్వమున్నకూడా ,తెలంగాణ సమాజానికి మొదటినుంచీ అవి వ్యతిరేకంగానే పని చేస్తున్నాయని సమావేశంలో ఆవేదన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీని పటిష్టం చేసుకొని దేశ రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాల పట్ల నిత్యం అప్రమత్తత తో వుండాలని సమావేశం భావించింది. తెలంగాణ ఇంటి పార్టీ ప్రాతినిధ్యం పార్లమెంటులో లేకపోవడం వలన తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లుతుందని అంశం పై చర్చ జరిగింది. ఇదే విషయాన్ని ప్రజలకు మరింతగా అర్థం చేయించి పార్లమెంటులో బి ఆర్ ఎస్ ఎంపీ ల ప్రాతినిధ్యం వుండి రాష్ట్ర హక్కులను కాపాడుకునే దిశగా ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. కాగా పలు అంశాలపై చర్చ సందర్భంగా అధినేత అందరి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో పాల్గొన్న నేతలు వారి వారి అభిప్రాయాలను అధినేత ముందుంచారు.

దాదాపు ఎనిమిది గంటల పాటు సాగిన సుదీర్ఘ చర్చల్లో.. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దెబ్బతీస్తున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల వైఖరులను తిప్పి కొడుతూ తెలంగాణ సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా భారీ బహిరంగ సభను నిర్వహించాలని కేసీఆర్ అధ్యక్షతన సాగిన సమావేశం నిర్ణయించింది.

## మా పైసలు.. మాగ్గావాలె!

మొదటి పేజీ తరువాయి..

ఖజానా దొల్లతనాన్ని బట్టబయలు చేసింది.

ఉద్యోగులకు సంబంధించిన రూ.8వేల కోట్ల బిల్లులు పెండింగ్ ఉన్నాయని, వీటిని వెంటనే చెల్లించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, జేఏసీ నేతలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను నిలదీశారు. ఆయా సంఘాల జేఏసీ నేతలు శుక్రవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. అత్యవసర బిల్లులతోపాటు మెడికల్ బిల్లులు ఉండటం గర్హనీయమని పేర్కొన్నారు.

ఈ బిల్లుల విడుదలకు పైరవీలు, పర్సంటేజీలతో సంబంధం లేకుండా చెల్లించాలని కోరారు. హెల్త్‌కార్డులు ఇవ్వాలని, ఐదు డీఏలను చెల్లించాలని, పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. వీటిపై స్పందించిన భట్టి మాట్లాడుతూ.. ఇక ఎవరి చుట్టూ తిరాగాల్సిన అవసరం లేదని, ఏప్రిల్ నుంచి నెలకు 500 కోట్ల చొప్పున పెండింగ్ బిల్లులను క్లియర్‌చేస్తామని హామీ ఇచ్చారు.

టీజీవో అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు కల్పించుకొని.. నెలకు రూ.వెయ్యి కోట్ల చొప్పున క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వివిధ సంఘాల నేతలు మారం జగదీశ్వర్, కస్తూరి, ముత్యాల సత్యనారాయణగౌడ్, వెంకటేశ్వర్లు, పుల్లం దామోదర్‌రెడ్డి, మారెడ్డి అంజిరెడ్డి, మణిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.రెవెన్యూ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. సచివాలయ ఉద్యోగుల సంఘం తరఫున 11 అంశాలను డిప్యూటీ సీఎం భట్టి ముందుంచారు. సప్లిమెంటల్ బిల్లులు, వాహన అద్దె చార్జీలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, సరెండర్ లీవులు, రిటైర్మెంట్ బిల్లులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, జీపీఎఫ్,



పీఆర్సీ ప్రయోజనాలను తక్షణమే విడుదల చేయాలని కోరారు.

### కాంట్రాక్టర్ల ధర్నాతో బయటకు వెళ్లిపోయిన భట్టి

వివిధ జిల్లాలకు చెందిన సుమారు 200 మంది కాంట్రాక్టర్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసేందుకు మధ్యాహ్నం సచివాలయానికి వచ్చారు. డిప్యూటీ సీఎంను కలిసేందుకు ఆయన సెక్యూరిటీ సిబ్బందితో పాటు సచివాలయం సెక్యూరిటీ బాధ్యతలు చూసే ఎస్పీఎఫ్ సిబ్బంది ఒప్పుకోలేదు.

తమలో కొందరినైనా డిప్యూటీ సీఎంతో కలిపించండి అని వేడుకున్నా సెక్యూరిటీ సిబ్బంది పట్టించుకోలేదు. దీంతో విసుగెత్తిన కాంట్రాక్టర్లు ఆయన చాంబర్ ఎదుట ఆందోళనకు దిగారు. రేవంత్ సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్టుగా వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. మూడేళ్లుగా తమ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చేందుకు డబ్బులు ఉంటాయి కానీ తమకు ఇవ్వడానికి లేవా అని నిలదీశారు. బిల్లులు క్లియర్ చేయడానికి 20 శాతం కమీషన్లు అడుగుతున్నారని, అంత మొత్తం ఎక్కడి నుంచి తేవాలని ప్రశ్నిస్తున్నారు. అప్పులు తెచ్చి పనులు చేశామని, వాటికి వడ్డీలు చెల్లించడానికే సతమతమవుతున్న తమకు 20 శాతం కమీషన్లు అడగడం ఏమిటని మండిపడ్డారు. కాంట్రాక్టర్ల ఆందోళనతో డిప్యూటీ సీఎం భట్టి సెక్రటేరియట్ నుంచి వెళ్లపోయారు. ఏడాదిన్నర కాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు దర్శనాల శంకరయ్య మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఆర్అండ్‌బీ, పీఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపల్ తదితర శాఖల్లో 10 లక్షల లోపు పనులు చేసిన కాంట్రాక్టర్లు సుమారు 6 వేల మంది ఉన్నారన్నారు. గత కొన్ని నెలలుగా ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కే రామకృష్ణారావును అనేకసార్లు కలిసి బిల్లులు చెల్లించాలని అడిగితే, రేపుమాపు అంటూ దాటవేస్తు న్నారని వాపోయారు. కాంట్రాక్టర్ల అందరి బిల్లులు 500 కోట్లు ఉన్నాయని, పెద్ద పెద్ద కాంట్రాక్టర్ల బిల్లులు ఇప్పటికే విడుదల చేశారన్నారు. ముఖ్యమంత్రిని కలిసే అవకాశం లేదని, ఉప ముఖ్యమంత్రి వద్దకు వెళ్దామన్నా కనీసం గేటు ముందు కూడా రానివ్వడం లేదన్నారు. ఇప్పటికే అప్పుల పాలయ్యామని ఆత్మహత్యలే శరణ్యమన్నారు. ఈనెల 22 వరకు ప్రభుత్వానికి సమయం ఇస్తున్నామని, అప్పటికీ చెల్లించుకుంటే 25న అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల మోహన్, ప్రధాన కార్యదర్శి రోసెల్లి కిషన్ రావు, ముఖ్య సలహాదారులు కొప్పుల అజయ్ కుమార్, ఉపాధ్యక్షులు చిందం శ్రీనివాస్, కోశాధికారి పి. రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# గుజ్జ గ్రామానికి ఆర్టీసీ బస్సులు పునరుద్ధరించాలి

### - రీజనల్ మేనేజర్‌కు సీపీఐ(ఎం) వినతి

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 07 (వార్త వేదిక సూర్య):** గుజ్జ గ్రామానికి నార్కట్ పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ను పునరుద్ధరించడంతోపాటు ప్రస్తుతం నడుస్తున్న నల్లగొండ డిపోకు చెందిన బస్సును గ్రామం లోపలికి వెళ్లి తిరిగి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం సీపీఐ(ఎం)నాయకులు నల్లగొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు నారి ఐలయ్య,బండ శ్రీశైలం మాట్లాడుతూ కరోనాకు ముందు నార్కట్పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఉదయం 6.30 గంటలకు నార్కట్పల్లి నుంచి బయలుదేరి బ్రాహ్మణ వెల్లేముల,పలివెల,గుజ్జ, సర్వేలో గ్రామాల మీదగా



చౌటుప్పల్ కు వెళ్లి తిరిగి అదే గ్రామాల మీదగా నార్కట్పల్లికి చేరుకునేది అన్నారు. ఉదయం సాయంత్రం ఇలా రోజుకు రెండు పర్యాయాలు తిరిగేదన్నారు. బస్సు సౌకర్యాలు లేకపోవడం వల్ల పండించిన పంటలను అమ్ముకునేందుకు రైతులు, విద్యాబుద్ధులు నేర్చుకునేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు,వివిధ అవసరాల కోసం వెళ్లే ప్రజలకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. నార్కట్ పల్లి ఆర్టీసీ బస్సులు తిరిగి పునరుద్ధరించాలని, నల్లగొండ నుంచి వస్తున్న బస్సులు గ్రామంలో పలికి రప్పించాలని కోరుతూ శుక్రవారం ఆరంభకు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య,గుజ్జ గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, నారాయణపురం మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, గుజ్జ మాజీ సర్పంచ్ చాడ నరసింహ,ఉప సర్పంచ్ వెలిజాల గోపిక,రైతు సంఘం నాయకులు బొమ్మగాని శంకరయ్య, మహిళా సంఘం నాయకురాలు కుకుడాల మంగమ్మ తదితరులు ఉన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

### మహిళలు ఓర్పు, సహనం, దయ, క్రమశిక్షణలకు ప్రతిక...

### మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీ పడాలి...

### అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలలో

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 7.(వార్త వేదిక సూర్య):** మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడినప్పుడే చరిత్రను మార్చిన వారు అవుతారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు.శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా మహిళమణులకు, జిల్లా మహిళా అధికారులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మహిళా దినోత్సవం అంటే ముందుగా గుర్తొచ్చేది అమ్మ అని, అమ్మను స్మరించుకోవడం చాలా ఆనందంగా ఉందని, మహిళా శక్తి గురించి మాటలు, పాటలు, పద్యాల రూపంలో చెప్పటం చాలా ఎమోషనల్ ఉన్నదని ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరూ అమ్మను గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ రోజుల్లో మహిళలు అని రంగాలలో ముందు ఉన్నారని వ్యవసాయం, వృత్తి నైపుణ్యం, పారిశ్రామిక , వ్యాపార రంగాలలో, కళలలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని ఇలాగే అన్ని రంగాల్లో ముందుండి జిల్లాను అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కలెక్టర్ కోరారు. సమాజంలో మహిళలకు సమాన హక్కులు కల్పించడం జరిగిందని అలాగే రాజ్యాంగంలో కూడ మహిళలకు ఫండమెంటల్



రూల్స్, మహిళల హక్కులు చట్టాలు రూపొందించి మహిళలకు సముచిత స్థానం కల్పించారు. అలాగే ప్రభుత్వాలు కూడా మహిళలకు డ్వాక్రా రుణాలు, మహిళా శక్తి కాంటీన్స్, మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, వితంతు పింఛన్లు, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు, ఎస్ హెచ్ జి గ్రూప్ రుణాలు ప్రారంభించిదని కలెక్టర్ అన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, అత్యాచారాలు , వరకట్న వేధింపుల పై మహిళలకు ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్స్, సఖి కేంద్రాలను ఏర్పాటు చేయనైనదని, ఆడ పిల్లలకు చదువుకొనుటకు మోడల్ స్కూల్స్, కేజీ వి బి స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయనైనదని, ఉద్యోగం చేయు మహిళలకు వర్కింగ్ ఉమెన్ హాస్టల్ హాస్టల్స్ ఉన్నాయని ఉద్యోగం చేయు మహిళలకు మెటర్నిటీ సెలవులు కల్పించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. మంచి ఆలోచన వలన మంచి మాటలు, మంచి



నడవడిక, మంచి వ్యక్తిత్వం, మంచి గుణం, మంచి చర్యలు ఉంటాయని దీనిని అందరూ అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.

నేటి మహిళా దినోత్సవం థీమ్ "మహిళలకి అలాగే బాలికలందరికి హక్కులు, సమానత్వం, సాధికారిత"ను సాధించుటకు థీమ్ పై ఏర్పాటు చేసిన సిగ్నేచర్ క్యాంపెయిన్‌పై జిల్లా కలెక్టర్, అధికారులు సంతకం చేశారు.

తదుపరి మహిళా అధికారులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అలాగే మహిళలకి నిర్వహించిన ఆటలపోటీలలో గెలిచిన సిబ్బందికి బహుమతులు ఇచ్చినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి శాఖ అధికారి నరసింహారావు, షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి కే లత, పి డి మెప్మా అధికారిని వై. రేణుక దేవి, టౌన్ ప్లానింగ్ అధికారిని వి .మాధవి, జిల్లా లీగల్ కౌన్సిల్ అడ్వకేట్ వాణి, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ కే.మాధవి, జిల్లా వైద్యాధికారి కోటాచలం తదితరులు పాల్గొన్నారు

# సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి

### డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ డాక్టర్ ఎన్ .వాణి.

### మహిళలు అన్ని రంగాలలో పోటీపడినప్పుడే చరిత్రను మార్చిన వారు అవుతారు.

### టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షులు ఎన్.మురళి

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 7(వార్త వేదిక సూర్య):** సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ డాక్టర్ ఎన్ వాణి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ' మహిళా ఉద్యోగాల సభ ' టీఎన్జీవో ఎస్ భవన్ ఎంప్లాయిస్ జే ఏ సి / టీఎన్జీవోఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ఇంటి నుండే సమానత్వం ప్రారంభం కావాలన్నారు. ఇంట్లో ఆడపిల్లలను మగ పిల్లలను సమానంగా చదివించాలని సమానంగా చూడాలన్నారు. ఆడపిల్లలపై వివక్షత చూపకుండా వాళ్ల అభిరుచులకు తగ్గట్టుగా చదువుకోనివ్వాలని నడుచుకొని ఇవ్వాలని కోరారు. ఆంక్షలు విధించవద్దన్నారు. విద్యా ఉపాధి రాజకీయ రంగాలలో మహిళలు భాగస్వామ్యం పెరగాలన్నారు. తల్లిదండ్రులు మగ పిల్లలకు మహిళలను గౌరవించే విధంగా విలువలు నేర్పాలని కోరారు.

టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగిళ్ల మురళి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పోటీపడినప్పుడే చరిత్రను మార్చిన



వారు అవుతారు అన్నారు. ప్రభుత్వ ప్రవేట్ రంగాలలో మహిళలు కీలక స్థానాలలో అధిరోహించాలని ఆకాంక్షించారు. చదివే మహిళా సాధికారతకు ప్రధాన ఆధారం అన్నారు. అమ్మాయిల చదువు కుటుంబాలకు వెలుగు నింపుతాయి అన్నారు. తల్లిదండ్రులు తమ కుమార్తెలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తూ మంచి విద్య అందించాలని కోరారు.

మహిళా ఉద్యోగులు, మహిళలు, బాలికలు ఎదురు కుంటున్న సమస్యలను చర్చించారు. భవిష్యత్తులో మజహిళలు వివిధ రంగాలలో రానించాలని ఆకాంక్షించారు. టీఎన్జీవో మహిళా నాయకురాలు మహిళా దినోత్సవ సందర్భంగా చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి –జై. శేఖర్ రెడ్డి, టి జి ఓ అధ్యక్షులు – శ్రీనివాస్, టిజిఓఎస్ నాయకులు – చరిత, ఐ సి డి ఎస్ పి డి– కృష్ణవేణి , టీఎన్జీవో ట్రెసారర్ – జయరావు, డిడి గ్రౌండ్వాటర్– రేవతి డా: లావణ్య, లావణ్య బ్రేక్ఇన్స్పెక్టర్, డా: అరుంధతి

డా: కృష్ణకుమారి, డా: పద్మ, డా: గీతావాణి, డా: రాజేశ్వరి

నాగమణి రెడ్డి, ఎంపీవో సుమలత, డి ఐ రాజు, నర్సింహాచారి, విజయ్, మనోజ్ ప్రదీప్, గంగపుత్రులసైదులు, సైదులు నాయక్, రమ్యసుధా, లక్ష్మి,అనురాధ,రుణదేవి, సునీత, వెంకటరమణ, శైలజ, నళిని, సంధ్య,సబెరా,గీతాంజలి, జయసుధ, భాస్కర్, లక్సయ్య, వెంకట్ రెడ్డి, ఎస్ కె ఖాసీం, అజీమోద్దిన్, రానదేవ్, దశరధ, అలీం, కిరణ్, దుర్గయ్య, వెంకటరమణ, బిక్షం ,శ్రీనివాస్ అంజనేయులు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ హైదరాబాద్‌తో బొగ్గు, గనుల శాఖ ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

దేశంలోని ఐఐటీలతో కలిసి ఈ సెంటర్ పనిచేస్తుంది. ఇందులో భాగంగా క్లీన్ కోల్ ఎనర్జీ, నెట్ జీరో పేరుతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీని ఐఐటీ హైదరాబాద్ స్థాపించింది. క్లీన్ కోల్ టెక్నాలజీ, బొగ్గు వినియోగంలో ఆధునిక సాంకేతిక అభివృద్ధి చేసే విషయంలో ఐఐటీ హైదరాబాద్ తో ఎంఓయూ చేసుకున్నాం. నెట్ జీరో లక్ష్యాలను చేరుకునేందుకు కటింగ్ ఎడ్జ్ సాంకేతికతలను అభివృద్ధి చేయడం, సుస్థిరంగా బొగ్గును ఎలా వినియోగించుకోవాలనే దానిపై ఐఐటీ పనిచేస్తుంది. భారత దేశంతో పాటు ప్రపంచ దేశాలకు క్రిటికల్ మినరల్స్ అవసరం ఉంది. క్రిటికల్ మినరల్స్‌ను గుర్తించేందుకు ఐఐటీ హైదరాబాద్ కూడా సాంకేతిక సాయం అందజేస్తుంది. కోలిండియా ఉద్యోగులకు కూడా సమీప భవిష్యత్తులో ఐఐటీ హైదరాబాద్ లో శిక్షణ అందించాలని చూస్తున్నాం.

## ఉద్యోగులు బకాయిల కోసం తిరగాల్సిన పనిలేదు

(మొదటి పేజీ తరువాయి)

వారి సమయంలో ప్రభుత్వ ఉద్యో గులు, పెన్షనర్లకు నెలలో ఏ తేదీలో జీతాలు పడతాయో అర్థం కాని పరిస్థితి ఉండేదని వివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్థిక ఇబ్బం దులు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యో గులకు ప్రతినెల క్రమం తప్పకుండా ఒకటో తారీఖున జీతభత్యాలు చెల్లిస్తున్నామని, రాష్ట్రంలో దాదాపు 13 లక్షల మంది (ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్) సిబ్బంది ఉన్నారని తెలిపారు. కేవలం రిటైర్మెంట్ బెనిఫిట్స్, మెడికల్ తదితర బిల్లును మాత్రమే పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు.

## పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమలలో స్థానికులకు కాకుండా స్థానికేతరులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయని, అటువంటి వాటికి ఆస్కారం ఇవ్వకుండా స్థానికులకు ఉపాధి కల్పించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటు వల్ల పారిశ్రామికవేత్తలకే కాకుండా ప్రభుత్వానికి కూడా ఆదాయం సమకూరుతుందని, యువ పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున కాలుష్యం లేని పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలని నిర్మల జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ఇండస్ట్రియల్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ కొండవీటి సుధీర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ కె భాస్కరరావు, వర్మ, తదితర యూనియన్ బ్యాంక్ అధికారులతో పాటు పారిశ్రామికవేత్తలు, ఫెడరేషన్ ప్రతినిధులు, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

## జాగ్రత్త మహిళా..!

గుంట నక్కలు ముసుగేసుకుని మన
చుట్టు తిరుగుతు మాయ మాటలు
చెప్పి నిన్ను మాయం చేస్తారు జాగ్రత్త
మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటిచుక్కలు ఎవరికి తెలుసు...!

బడికి వెళ్లే ఆడ పిల్లపై నీ వెయ్యి
కన్నులు వేసి ఉంచు మహిళా..!
రెప్పపాటు ఆదమరచినావో
డేగ లాగా తన్నుకొని పోతారు జాగ్రత్త
మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటిచుక్కలు ఎవరికి తెలుసు...!

పొలం పనుల కోసం పొయ్యేటప్పుడు
బుడ్డదాన్ని వెంట తీసుకునిపో...
మరచి పోయినావో కామాంధుల
కాటుకు బలై పోతుంది జాగ్రత్త
మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటిచుక్కలు ఎవరికి తెలుసు...!

కూలి నాలికి పొయ్యేటప్పుడు చీడ
పురుగుల బారిన పడకుండా
నిండు వస్త్రధారణతో వెళ్లు...
మరచి పోయినావో చుట్టు ముట్టి
చిత్రవధ చేస్తారు జాగ్రత్త మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటి చుక్కలు ఎవరికి తెలుసు...!

అంతా నావాళ్ళే అని గుడ్డిగా నమ్మకు
మహిళా..!
నీ వెనక గోతులు తీసేది నీ వాళ్ళే అని
తెలుసుకో మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటి చుక్కలు ఎవరికి తెలుసు...!

సమాజంలో ఉన్న కొంత మంది
గురించి మాత్రమే వారు మంచిగా
మారుతారు అని ఆశిస్తు...
తరలిపో తరలిపో.. చీకటి నుంచి వెలుగుకు
తరలిపో.. కుందేలువి కావు.. పులిలా మారిపో..
వెంటాడే ఒడిదుడుకుల మృగాలతో యుద్ధానికి
తరలిపో..." ఓ మహిళా మీకివే మా వందనాలు.
కంటిపాపలా కాపాడే 'స్త్రీమూర్తి'కి అంతర్జాతీయ
మహిళా దినోత్సవ శు
భాకాంక్షలు 2025



- మంజుల పత్తిపాటి
(కవయిత్రి).
మాజీ ఆలేరు వ్యవసాయ
మార్కెట్ కమిటీ డైరెక్టర్

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






## రికార్డు అసిస్టెంట్‌లను వి.ఎల్.ఓ.లుగా అవకాశం కల్పించాలి

**రికార్డు అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి వీరన్న..**

**మోత్కూరు, మార్చి 07(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో 10,954 రెవిన్యూ గ్రామాలకు విలేజ్ లెవల్ ఆఫీసర్ (వి.ఎల్.ఓ) పోస్టులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని రికార్డు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి వీరన్న అన్నారు. శుక్రవారం నాడు ఆయన యాదాద్రి జిల్లా మోత్కూరు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2700 రికార్డు అసిస్టెంట్ లు పనిచేస్తున్నారని వారికి వి.ఎల్.ఓ లు గా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా 61 సం.. నిండిన వి.ఆర్.ఏ వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అలాగే పోస్టింగ్ లు కేయయించని 100 మంది రికార్డు అసిస్టెంట్ లకు తక్షణమే ఆర్డర్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు బుంగ చరణ్ రాజ్, బాలస్వామి, రమేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ నాయకులు విమర్శలు అర్ధ రహితం

**- మార్కెట్ కమిటీ ఛైర్మెన్ విమల**



**మోత్కూరు 07( వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో దూసుకుపోతున్న శాసన సభ్యులు మందుల సామేల్‌పై బి.ఆర్.ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు అర్ధ రహితమని మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనేముంతల విమల అన్నారు.శుక్రవారంనాడు ఆమె మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ ఇసుకు, భూ దందాలు, కబ్జాలు బి.ఆర్.ఎస్‌లో జరిగాయని అన్నారు. ఎమ్మెల్యే సామేల్ కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారని దానిని జీర్ణించుకోలేకబి.ఆర్.ఎస్ నాయకులు అవాకులు చెవాకులు పేలుతున్నారని మండి పడ్డారు. బి.ఆర్.ఎస్ హయాంలో దుర్మరపు పాలనలో జరిగిందని, కాంగ్రెస్ హయాంలో ప్రజా పాలనలో కొనసాగుతుందని తెలిపారు. అభివృద్ధి వైపు దూసుకుపోతున్న ఎమ్మెల్యేపై బి.ఆర్.ఎస్ దుష్ప్రచారం ఇకనైనా ఆపాలని హితవు పలికారు.

## చలివేంద్రాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి : లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

**మోత్కూరు, మార్చి 07 (వార్త వేదిక సూర్య):** ప్రయాణికులకు దాహార్తి తీర్చేందుకు మోత్కూరు ఆర్టీసీ బస్టాండ్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో త్రాగునీటిని శుద్ధి చేసిన చలివేంద్రాన్ని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ గుజ్జం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి ఏర్పాటు చేశామని అన్నారు. శుక్రవారం నాడు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు



చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి మోత్కూరు బస్టాండ్ కు వచ్చే ప్రయాణికులందరికీ శుద్ధి చేసిన చల్లటి తాగునీరు అందించాలన్నా తలంపుతో ప్రతి ఏడాది ఆర్టీసీ బస్టాండ్ లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు .ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బస్టాండ్ ఆర్టీసీ కంట్రోలర్ కె.ఎల్లయ్య, రెడ్ క్రాస్ మోత్కూరు మండల శాఖ అధ్యక్షుడు ఓ సత్య నాథ్ ,కోశాధికారి బుస్సరవి, జిల్లా డైరెక్టర్ లు ఎస్ ఎన్ చారి, చేపూరి అనిల్ ,అహ్మద్, యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు బీసుమత్స్యగిరి, శివ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మహిళా మోర్చ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**- పాల్గొన్న యాదాద్రి జిల్లా నాయకురాల్లు**





**ఆలేరు నియోజకవర్గం/వార్తా వేధిక సూర్య:** హైద్రాబాద్‌లోని నాంపల్లిలో గల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను రాష్ట్ర అధ్యక్షురాలు శిల్ప రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర పాల్గొని జిల్లాలో మహిళా మోర్చ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యక్రమాల గురించి ప్రసంగించారు,అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలపై అద్భుతమైన పాట పాడి అందరిలో స్ఫూర్తిని నింపారు,ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షురాలు లక్ష్మి,మాధవి,చిత్రలేఖ, నాయకురాల్లు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# జగన్మోహిని అలంకరణలో స్వామి వారికి సేవలు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 07(వార్త వేదిక):**

యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం స్వామి వారి ఆలయములో నిత్యారాధనల అనంతరము ఉదయం శ్రీ స్వామి వారిని జగన్మోహిని అలంకార శేవలో అలంకరించి ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందము, పారాయణీకులు అత్యంత వైభవముగా ఆలయ తిరువీధులలో ఊరేగించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి, కార్యనిర్వహణాధికారి ఎ. భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధి కారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు.

జగద్రక్షణ తత్పరతలో భగవానుని అవతార లీలా విశేషములు అద్భుతమై ఉన్నాయి. శ్రీ స్వామి వారు తన జగన్మోహన లీలా విలాసమును తెలియజేస్తూ లోకోత్తరమైన సౌందర్యాన్ని ఆకర్షణ శక్తిని కలిగిన జగన్మోహిని అలంకారములో భక్తులకు దర్శనభాగ్యము కలిగించును. క్షీరసాగర మథనము వేళ, శ్రీహరిజగన్మోహినిగా అవతరించి రాక్షసులను తన మాయామోహ పరవశంలో పడవేస్తూ, దేవతలకు అమృతమును అందించిన తీరు ఎంతో మనోహరము, జగత్తు అంతా మాయా మోహమని, ఎవరైతే మోహమును త్యజిస్తారో వారికి అమృతత్త్వము లభించునని, శ్రీ స్వామి వారు ముగ్ధ మోహన రూప, లావణ్య, కారుణ్యాది విశేషములతో జగన్మోహన దివ్య రూపమైన మోహినిగా స్వామి వారు విలక్షణమైన రూపాన్ని దర్శింపజేస్తూ భక్తులను అనుగ్రహించుట ఈ వేడుకలోని ప్రత్యేకత.



సాయంత్రం సమయంలో శ్రీ స్వామి వారి ఆలయములో నిత్య ఆరాధనల అనంతరము రాత్రి 08:00 గంటలకి శ్రీస్వామి వారిని అశ్వ వాహన శేవ లో ఆలంకరించి ఎదుర్కోలు మహోత్సవము ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, అర్చక బృందం, పారాయణీకులు అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ వేడుకలో ఆలయ అధికారులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అశ్వ వాహన శేవ, ఎదుర్కోలు ఉత్సవము ప్రత్యేకత

బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించబడే వేడుకలలో అత్యంత ప్రాధాన్యత కలిగిన వేడుక ఈ ఎదుర్కోలు ఉత్సవము భగవానుడి అనుగ్రహము పొందడానికి భాగవతోత్తములు, ఆచార్య పురుషులు, నిత్యులు, ముక్తులు శ్రీ స్వామి వారి, అమ్మవారి అనంత కళ్యాణ గుణములను వివరిస్తూ రెండు వైపులా కన్యా నిశ్చయాన్ని నిర్వహించు వేడుకయే ఈ ఎదుర్కోలు ఉత్సవము. అమ్మవారు శ్రీ స్వామి వారిని వెన్నంటి ఉండి, నిత్యానపాయినిగా భగవత్ అనుగ్రహాన్ని ఆయా అవతారములలో భక్తులకు అందించిన తీరు అపూర్వమని, శ్రీ స్వామి వారి కరుణా సముద్రమును, దయార్ద్ర హృదయమును, భక్త వాత్సల్యమును పేర్కొనుచూ ఈ వేడుక నిర్వహిస్తారు. ఎదుర్కోలు మహోత్సవమునకు స్వామి వారిని ఆశ్వవాహనారూఢునిగా ఊరేగించుచు ఆస్థాన మండపములో వేంచేపు చేశారు. అశ్వము చపలత్వమునకు ఇంద్రియములకు ప్రతీక. మానవుడు చపల చిత్తమును వదలి, ఇంద్రియ నిగ్రహము కలిగిన నాడే, మోక్షసిద్ధి కలుగునని, తెలియజేస్తూ స్వామి వారు అశ్వవాహనారూఢుడై ఎదుర్కోలు ఉత్సవమునకు వేంచేయుట ఎం

తో విశేషమై ఉన్నది. ధార్మిక, సాహిత్య, సంగీత మహాసభలు బ్రహ్మోత్సవాలలో ఈ సాయంత్రం 06:00 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.





## మోటకొండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 07 (వార్త వేదిక సూర్య):**

మోటకొండూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మికంగా సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ప్రీఫైనల్ పరీక్షలు ఎలా రాస్తున్నారు అని పరిశీలించారు. ప్రధాన ఉపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయునితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనంను పరిశీలించి, స్వయంగా కలెక్టర్ విద్యార్థులకి బోజనాలు వడ్డించారు. విద్యార్థులకు మంచి వాతావర



ణంలో నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేయాలని సూచించారు.

## పట్టణ పేదల సంక్షేమానికి బడ్జెట్లో నిధులు కేటాయించాలి

**నల్లగొండ జిల్లా బ్యూరో,మార్చి 07 (వార్త వేదిక సూర్య):**

2025 26 రాష్ట్ర శాసనసభ బడ్జెట్లో పట్టణ పేదల సంక్షేమానికి నిధులు పెంచాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ పేదల సంఘం కన్వీనర్ దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు శుక్రవారం నలగొండ ఆర్డిఓ కు పట్టణ పేదల సంఘం ఆధ్వర్యంలో పట్టణాలలో భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయుట, పట్టణ ప్రాంతాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వర్తింప చేయుట కు రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేసి 2025-26 బడ్జెట్లో నిధులు కేటాయించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో విలీన గ్రామాలు, శివారు ప్రాంతాలలో నేటికీ వ్యవసాయ పై ఆధారపడి నివసిస్తున్న నిరుపేదలందరికీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (100 రోజుల పని) అమలు చేయాలని, భూమిలేని వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని పట్టణంలో భూమిలేని పేదలందరికీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు నల్గొండ పట్టణంలో 2013లో మామిల్లగూడెం, గంధం వారి గూడెం, కేశరాజు పల్లి, శేషమ్మ గూడెం, చర్లపల్లి, మర్రిగూడెం, అర్జాలబావి తదితర 7 గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలో విలీనం చేశారని దీనితో ఉపాధి హామీ పథకం రద్దు అయినదని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అనేక ఆందోళనలు చేసిన ప్రభుత్వాలు మొండిగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. దాని ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రవేశపెట్టి సంవత్సరానికి 12,000 ఇవ్వడానికి గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేస్తున్నారు నలగొండ పట్టణంలో విలీన పంచాయతీలతో పాటు శివారు ప్రాంతాలు పానగల్లు, గొల్లగూడ, పెద్దబండ, పాతబస్తీ, మాన్యంచెల్క, పద్మా



నగర్, చైతన్య నగర్, ఏ ఆర్ నగర్ సుందరయ్య నగర్ తదితర ప్రాంతాలలో భూమిలేని పేదలు ఎలాంటి ఉపాధి పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతు పట్టణంలో పనులు దొరక్క విలీన పంచాయతీలకు గ్రామాలకు వ్యవసాయ పనులు పత్తి తీయడానికి, వరి నాట్లు వేయడానికి సుదూర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తుందని అన్నారు. దూర ప్రాంతాలలోకి వెళ్ళినప్పుడు ఆటో ప్రమాదాలు జరిగి కుటుంబాలు కోల్పోయిన వారు ఉన్నారని అన్నారు ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించాలని కోరుతుంటే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గించి మరింత నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా సంవత్సరానికి 12,000 రూపాయలు ఇవ్వడానికి నిర్ణయించి అమలు చేస్తున్నది గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని వారే పేదలా? పట్టణాలలో భూమిలేని పేదలు పేదలుకారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే పట్టణాలలో ఉండే భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పట్టణ ప్రాంతాలకు వర్తింపచేయడానికి రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేసి 2025-26 బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు లేనియెడల పట్టణ పేదలందరికీ కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లావణ్య, శ్రీవాణి, దేవిక , లింగమ్మ, ఎల్లమ్మ మధుసూదన్, సుకన్య, సునీత, ప్రమీల, జయమ్మ, అంజయ్య, సరస్వతి,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శిగా బీమపంగు గోపి

**- నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 07(వార్త వేదిక):** సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శిగా గరిడేపల్లి మండలానికి చెందిన బీమాపంగు గోపి నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా గోపి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.



సహా చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## నాంపల్లిలో ఘనంగా అంతర్జాతీయ మహిళల దినోత్సవం

**సికింద్రాబాద్ మార్చి 07(వార్త వేదిక సూర్య):** నాంపల్లి లోని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) స్టేట్ మహిళ మోర్చా ప్రెసిడెంట్ శిల్పా అద్వ రయంలో ఘనంగా అంతరిజ్ఞాతీయ మహిళల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి



బొగ్గు గనుగుల శాఖ మంత్రి వర్యులు గంగరపు కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనా శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ మహిళలు అందరూ అన్ని రంగాల్లో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డికె అరుణ స్థానిక మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ స్థానిక బీజేపీ పార్టీ మహిళలు పాల్గొన్నారు

## బౌద్ధనగర్ డివిజన్ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు

**- కార్పొరేటర్ కంది శైలజ**



**సికింద్రాబాద్ మార్చి 07 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు బౌద్ధనగర్ డివిజన్ మహిళలందరికీ స్థానిక కార్పొరేటర్ కంది శైలజ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... మహిళలు అందరూ అన్ని రంగాల్లో ముందు ఉండాలని పేర్కొన్నారు.

# రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

## రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆమనగంటి స్వామి



**రామన్నపేట,మార్చి 07 (వార్త వేదిక సూర్య):** ఆర్థికంగా,సామాజికంగా, రాజకీయంగా వెనుకబాటుకు గురైన రజకుల సమస్యలను పరిష్కరించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆవనగంటి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సూరారం,తుర్కపల్లి, బాచుపల్లి గ్రామాల్లో రజక వృత్తిదారుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రజకుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని అన్నారు.ఇప్పటికీ అన్ని రంగాల్లో రజకులు వెనుకబాటు గురయ్యారని కావున ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల్లో రజకులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ప్రాధాన్యం కల్పించాలని, ప్రతి గ్రామానికి సొసైటీ భవనం నిర్మించి,50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రజకులకు పెన్షన్ అందివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పొన్నం ఉప్పలయ్య, తుర్కపల్లి గ్రామ నాయకులు బాసాని శ్రీనివాసులు, కొండ్రాతి వెంకటయ్య, బాసాని మల్లయ్య, బాసాని దామోదర్, కొండ్రాతి చిన్నరాములు, సూరారం గ్రామ రజక సభ్యులు మద్రిపెల్లి బాలయ్య, మద్రిపెల్లి మత్స్యగిరి, తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు సకాలంలో అందించాలి

- వేసవికాలంలో కాలంలో పని ప్రదేశాలలో తగిన వసతులు కలిపించాలి
- తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఆండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతి రెడ్డి డిమాండ్



**మోటకొండూరు,మార్చి 07 (వార్త వేదిక సూర్య):** మోటకొండూరు మండలం సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలలో పనులు చేస్తున్న పారిశుద్ధ కార్మికులకు పెండింగ్ వేతనాలుస కాలంలో అందించి వేసవికాలంలో పని ప్రదేశంలో తగిన వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ ఎంపీడీవో ఆఫీసులో ఎంపీవో చంద్రశేఖర్ కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగిందిఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతిరెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 12,769 గ్రామపంచాయతీలో గాను 60 వేల పై చీలుకు పంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారని వారికి ప్రభుత్వం పెండింగ్ వేతనాలు సకాలంలో అందించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికే చాలీచాలని వేతనముతో పనిచేస్తున్నారని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 చెల్లించాలని చెప్పినప్పటికీ ప్రభుత్వం మొండివైఖరి వీడి దాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ కార్మికులను రెండవ పి ఆర్ సి పరిధిలోకి తీసుకువచ్చి జీవో 60 ప్రకారం కేటగిరి వారిగా కనీస వేతనం అమలు చేయాలని గ్రామాల్లో అపరిశుభ్రంగా ఉన్న గ్రామాలను శుభ్రం చేసి ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు అందిస్తున్న వీరిని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని గతఅసెంబ్లీ ఎన్నికల ముందుకాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సమ్మె చేసిన సందర్భంలోశిబిరాల వద్దకు వచ్చి మేము అధికారంలోకి వస్తే మీకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి మీ సమస్యలన్నింటినీ పరిష్కారం చేస్తామని చెప్పిన మాట ఇప్పటివరకు నెరవేరలేదని కార్మికులను మోసం చేయడమేనని విమర్శించారుఈ వేసవి కాలంలో పంచాయతీ కార్మికులు పనిచేస్తున్న ప్రదేశాలలో తగిన వసతులు కల్పించాలనిమండల వ్యాప్తంగా కార్మికులందరికీ చెప్పులు నూనెలు బట్టలు పనిముట్లు అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు ఇప్పటివరకు సిఐటియు గత పోరాట ఫలితంగా గతంలో 153 కోట్లు పెండింగ్ వేతనాలు విడుదల అయినాయనిఅయినా ఇంకా ఒక్కొక్క గ్రామంలో ఐదు నెలలు ఆరు నెలలు పెండింగ్ వేతనాలు ఉన్నాయని వాటిని వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మోటకొండూరు మండల అధ్యక్ష కార్యదర్శులు గోసంగి పరమేష్ బోగారం వీరస్వామిఉపాధ్యక్షులు కాసగళ్ల రవి ఆడెపు ఇస్తారి బుగ్గ శ్రీశైలం భువనగిరి వెంకటయ్య వంగపల్లి బాబు బొట్ల మైసయ్య మునెమ్మబొట్ల మైసయ్య ఆడెపు శ్రీధర్ బొట్ల లలిత లక్ష్మీనరసింహ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలలో బకాయి పడిన వేతనాలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలి

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె సోములు



**రామన్నపేట,మార్చి 07 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) రాష్ట్ర పిలుపులో భాగంగా శుక్రవారం రామన్నపేట ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు హాజరై మాట్లాడుతూ వివిధ పంచాయతీలలో బకాయి వేతనాలు మూడు నెలల నుండి ఏడు నెలల వరకు బకాయి పడ్డాయని రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు ప్రతి నెల ఒకటవ తారీఖున ప్రభుత్వ ఉద్యోగుల వాలే వేతనాలు చెల్లిస్తామని చెప్పినప్పటికీ వేతనాలు చెల్లించబడలేదు. రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన వేతనాలు వెంటనే చెల్లింపులు చేయాలని ప్రభుత్వమే నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని ప్రకటించినప్పటికీ అట్టి ప్రకటన అమల్లోకి రాలేదని తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రతి నెల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్రంలో మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే కనీస వేతనాలు అమలు చేస్తామని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వం అనేక పోరాటాల నిర్వహిస్తున్న దాటవేత ధోరణి అవలంబిస్తుందని రాష్ట్రంలోని అన్ని వర్గాలలో మార్పులు తీసుకొస్తానన్న ప్రభుత్వం గత ప్రభుత్వం కట్టు బానిసల్లా ఉండే జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని తీసుకువచ్చి ఆదివారం సెలవులు .పండుగ సెలవులు. సమయపాలన .ఇటువంటి అమలు కాకుండా దుర్భరమైన జీవితాలు గడుపుతున్న ఏ శాఖలో లేని విధానాలను ఈ శాఖలో తీసుకొని వచ్చి పంచాయతీ సిబ్బంది ని చాలా ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఈ పంచాయతీ ఉద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని రాబోయే బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ఏవిధంగానైతే అమలుకు తీర్మానం చేశారో రాష్ట్రంలో 90 శాతం దళితులు ఉన్న గ్రామపంచాయతీ ఉద్యోగుల పట్ల ఇబ్బందికరంగా ఉన్నటువంటి 51 జీవోను సవరించాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని స్వయంగా ముఖ్యమంత్రి గారె చొరవ చూపి చర్యలు చేపట్టాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దుకై అసెంబ్లీలో ప్రకటన చేయాలని పంచాయతీ సిబ్బందికి న్యాయం చేయాలని కనీస వేతనాలు 26,000 అమలు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రతి కార్మికుడి కుటుంబం వీధిన పడకుండా 15 లక్షలు అమలు చేయాలని కోరుతూ బకాయి పడిన వేతనాలు వెంటనే చెల్లించాలని రాష్ట్రంలో ఎండల తీవ్రత బాగా పెరిగినందున ఒక్క పూట పనులకు సిబ్బందికి అవకాశాలు కల్పించాలని కోరడం జరిగినది.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాదె ఎల్లయ్య మండల ప్రధాన కార్యదర్శి నకరేకంటి రాము మండల కన్వీనర్ కడారి భాగ్య మంచల రేణుక కాడ యాదమ్మ బూడిది మారయ్య చిన్న లచ్చి స్వామి బొడ్డు సాలయ్య నకరికంటి యాదమ్మ నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఓబిసిలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27% వాటా రిజర్వేషన్ ఉండాలన్నది మండల్ కమీషన్ నిర్ణయం

## ములయాళం సింగ్ యాదవ్ యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అద్యక్షుడు మేకల బాలు యాదవ్



**మోటకొండూరు,మార్చి 07 (వార్త వేదిక సూర్య):** మండల్ కమీషన్ పరిచయం 1990ఆగస్టు 7తేదిన నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం మండల్ కమిషన్ (రెండవ జాతీయ బీసీ కమిషన్) నివేధిక చేసిన ఒక సూచన ను పాక్షికంగా అమలు చేసిందనీ ములయాళం సింగ్ యాదవ్ యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అద్యక్షుడు మేకల బాలు యాదవ్ అన్నారు.ఓబిసి లకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27% వాటా రిజర్వేషన్ ఉండాలన్నది మండల్ కమీషన్ నిర్ణయం.సుప్రీం కోర్టు ఆ నిర్ణయంపై స్టే విధించిన అనంతరం స్టే ఎత్తేసి 1993 సంవత్సరం నుండి కేంద్ర ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలో కూడా 27% రిజర్వేషన్ ఓ బి చి లకు కల్పించారు.

1979 జనవరి 1 న రాష్ట్రపతి ఆమోదంతో జనతా ప్రభుత్వ హయంలో కమీషన్ ఆవిర్భవించింది. రాజ్యాంగంలో ఆర్టికల్ 340 తెలిపిన వివరాల ప్రకారం బీసీ ల స్థితిగతుల గురించి పరిశోధించి వారి పరిస్థితులను మెరుగుపరిచేందుకు రాష్ట్రపతి మండల్ కమీషన్ ఏర్పరిచారు. సాంఘికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల గురించి ఆర్టికల్ 15(4), 16(4) లకు నిర్ణయం తీసుకునేందుకు 11 సూచికతో పరిశోధించిన మండల్ కమీషన్ భారతదేశ జనాభాలో 52% ఉన్న 3, 743హిందూ, హిందూయేతర ఒ బి సి కులాలు, సామజిక సమూహాలున్నాయని చెప్పి వారి యొక్క సమగ్రాభివృద్ధికి 40 సూచనలు మండల్ కమీషన్ చేసింది. జాతీయ బ్యాంకులో, ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం ఏ విధంగా అందుకున్న ప్రైవేటు సంస్థలో కూడా 27% వాటా ఇవ్వాలన్న ప్రధాన సూచనతో సహా 40 ముఖ్యమైన అంశాలను సూచిస్తూ డిసెంబర్ 31, 1980 న మండల్ కమీషన్ తన నివేదికను సమర్పించింది 10 సంవత్సరాల అనంతరం అప్పటి కేంద్ర ప్రభుత్వ 7ఆగస్ట్,1990 న కేవలం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మాత్రమే ఓ బి సి లకు 27% రిజర్వేషన్ కల్పించింది ఈ నేపథ్యంలో మండల్ కమీషన్ నివేదిక అమల్లోకి వచ్చింది దీనిని ఆగస్ట్ 7తేదిన మండల్ డే గా ఆగస్ట్ నెల ను మండల్ మంత్ కూడా జరుపాలని పిలుపునిస్తూ మండల్ కమీషన్ అన్నింటినీ సమగ్రంగా వెంటనే అమలు చేయాలని, అట్లనే 2011 కుల గణనలో ఓ బి సి కుల సంఖ్యను బహిర్గతం చేయాలని కోరుకుంటూ మండల్ నివేదిక 40 సూచనలు సంక్షిప్తంగా ఉన్నది.



## ఇంటర్మీడియట్ పరీక్షలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా నోడల్ అధికారి


**మోత్కూరు, (వార్త వేదిక సూర్య):** మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నడుస్తున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను శుక్రవారం జిల్లా నోడల్ అధికారి రమణి అకస్మికంగా తనిఖీ చేశారు.

శుక్రవారం నాడు ప్రథమ సంవత్సరం పరీక్షలు వ్రాసే విద్యార్థులు మొత్తం 486 విద్యార్థులకు 467 విద్యా ర్థులు పరీక్షలకు హాజరైనట్టు 19మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యినట్లు చీఫ్ సూపరింటెండెంట్ జి.పరశురాములు తెలిపారు.




## మహిళా దినోత్సవం సందర్భంగా ఐలు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ

### ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి



**రామన్నపేట, మార్చి 07 (వార్త వేదిక సూర్య):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో వ్యాసరచన పోటీ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు -పరిష్కార మార్గాలు అనే అంశంపై నిర్వహించడం జరుగుతుంది ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి తెలిపారు. మహిళల న్యాయవాదులు మహిళా ఉద్యోగులు ఈ అంశంపై వ్యాసాన్ని రాసి ఐలు నాయకులు బోల్లపెల్లి కుమార్, చింతల రాజశేఖర్ రెడ్డి, బొడ్డు కిషన్, ఎండి నిహాల్‌లకు 10 వ తేది సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని కోరారు. వ్యాసరచనలో గెలుపొందిన వారికి, పాల్గొన్న వారందరికీ బహుమతులు ఇవ్వబడునని తెలిపారు.ఈ క్రింది ఫోన్ నెంబర్స్ 9848154535, 96665 67321, 9948781771 సంప్రదించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుక్క దువ్వ సోమయ్య, తడక మోహన్, పాల్వంచ జగతయ్య, సిస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి

**ఆత్మకూర్ (యం), మార్చి 07 (వార్త వేదిక సూర్య):** గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల గౌరవాధ్యక్షులు నోముల స్వామి,అధ్యక్షులు కూరెళ్ళ కిష్టయ్య మాట్లాడుతూ బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని,ప్రతి నెల ఒకటవ తేదీనే వేతనాలు చెల్లించాలని, కారోబార్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల



కార్యదర్శి జ్ఞానేశ్వర్,ఉపాధ్యక్షులు రాగటి శ్రీను,కే లింగమ్మ,శ్రీరామక్క,కే పుష్ప,ఎస్ పద్మారెడ్డి,పి కిష్టయ్య,డి స్వామి,ఎం మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎలిమినేటి మాధవరెడ్డి వర్ధంతి



**చిట్యాల,మార్చి 07 (వార్త వేదిక సూర్య):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూంమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి 25వ వర్ధంతిని చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని మాధవరెడ్డి విగ్రహానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాధవరెడ్డి మంత్రిగా జిల్లా అభివృద్ధికి చేసిన కృషిని, సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జినుకల లింగస్వామి, కానుగుల విష్ణు, లోడే చిరంజీవి గౌడ్, మేడి ముత్తయ్య, అంతటి నరేష్ గౌడ్, లోడె సైదులు గౌడ్, ఆవుల రాము యాదవ్, లోడే యశ్వంత్ గౌడ్, పబ్బు శివ గౌడ్, చిన్నం శివ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 07-03-2025, శుక్రవారం**

### శ్రీస్వామి వారి ఆదాయము రూ: 16,95,877/-

**శ్రీ స్వామి వారికి 576 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 28,800/- |
| ప్రధాన బుకింగ్ | - | 19,300/- |
| కైంకర్యములు | - | Nill/- |
| సుప్రభాతం. | - | 1,100/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,07,100/- |
| వ్రతాలు | - | 49,600/- |
| వాహన పూజలు | - | 8,300/- |
| VIP దర్శనం | - | 1,65,000/- |
| ప్రచారశాఖ | - | 13,150/- |
| పాతగుట్ట | - | 20,300/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,23,000/- |
| యాదఋషి నిలయం | - | 40,260/- |
| సువర్ణ పుష్పార్చన | - | 38,000/- |
| శివాలయం | - | 8,550/- |
| శాశ్వత పూజలు. | - | Nill/- |
| పుష్కరిణి | - | 700/- |
| ప్రసాదవిక్రయం | - | 5,66,540/- |
| లాకర్స్ | - | 160/- |
| అన్నదానం | - | 6,017/- |
| విమాన గోపురం | - | Nill/- |
| లీజెస్ | - | 5,00,000/- |
| ఇతరములు | - | Nill/- |








## కొండగడప ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

**మోత్కూరు, మార్చి 07 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డి .ఈ.ఓ ఏ తేజ ప్రధానోపాధ్యాయులుగా ఎస్.వరుణ్ ఎం.ఈ.ఓ గా బి.శృతిగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు గంధం శ్రీనివాస రావు, పురుగుల రాములు పాల్గొన్నారు.

## కిషోర్ హాయంలోనే తుంగతుర్తి అభివృద్ధి

**- మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ యాకుబ్ రెడ్డి**

**మోత్కూరు, మార్చి 07 (వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ కుమార్ హయాంలోని అభివృద్ధి జరిగిందని మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ లు అన్నారు. శుక్రవారం నాడు మోత్కూరులో మాట్లాడారు. పధవుల కోసం పార్టీలు మారి నీతి ముచ్చట చెప్పుకుంటే ఊసరవెల్లులు సిగ్గుపడుతున్నాయని అన్నారు. గత ఎన్నికల వరకు బి.ఆర్.ఎస్ ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే



పదవుల కోసం పార్టీ మారిందోవరో.. 25ఏళ్లుగా ఒకే పార్టీ లో కొనసాగుతుందోవరో ప్రజలకు తెలుసునన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్. బయ్యాని పిచ్చయ్య, మాజీ ఎంపీటీసీ పానుగల్ల విష్ణు మూర్తి, రైతు బంధు మండల మాజీ అధ్యక్షులు సోం మల్లు, బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, పట్టణ మాజీ కార్యదర్శి గజ్జి మల్లేష్, దామోదర్ రెడ్డి, నెర్లకంటి మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.



## మోటకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీలు

**- పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 07(వార్త వేదిక):** మోటకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మికంగా సందర్శించారు. డాక్టర్ లు మరియు సిబ్బంది సమయానికి రావాలని సూచించారు. వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ పరిసరాలు శుభ్రగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లొద్దని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి రోజు ఓపి కి ఎంత మంది వస్తున్నారని, ఈ రోజు ఎంత మంది వచ్చారని అడగడంతో 60 మంది వచ్చినట్లు డాక్టర్ సమాధానం తెలిపారు.

## ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండం నాగరాజు

**- నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్**



**యాదాద్రిభువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 07(వార్త వేదిక):** సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా తుర్కపల్లి మండలానికి చెందిన కొండం నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహా చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.


# కుట్టు మిషనే ఆమెకు జీవనాధారం

**అనారోగ్యంతో భర్త మృతి చెందిన ఇద్దరు పిల్లలు చదివించి ఓ స్థాయికి చేర్చి...**

**( అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వార్త వేదిక సూర్య ప్రత్యేక కథనం)**



**మోత్కూరు మార్చి 07 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణానికి చెందిన బుసిగంపల పుష్ప అనే వితంతువు మహిళ తన భర్త బుషిగంపల శ్రీను అనారోగ్యంతో 03=05=2002న మరణించారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా తన "వార్త వేదిక సూర్య " దినపత్రికతో శుక్రవారం నాడు పాలు పంచుకుంది. తన భర్త కోల్పోయే నాటికి పుష్ప కు సందీప్ (07) హరీష్ (04 ) ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. భర్తను కోల్పోయిన పుష్ప మగదిక్కు లేదని అధైర్య పడకుండా తనకున్నటువంటి కుట్టుమిషనే జీవనాధారంగా మలుచుకొని జాకెట్లు చీరల అంచులను కుడుతూ పిల్లలను చధివించింది. పెద్ద కుమారుడు ఇంటర్మీడియట్ వరకు పూర్తి చేసి చిత్ర పరిశ్రమలో హైదరాబాద్ లో మణికొండ చిత్రపరిశ్రమ కాలనీలో కెమెరామెన్ గా పనిచేస్తున్నాడు. చిన్న కుమారుడు హరీష్ బీటెక్ సెకండియర్ చదువుతున్నా క్రమంలో మూడేళ్ల క్రితం ప్రభుత్వ ఉద్యోగాలు నోటిఫికేషన్ వేయడంతో బెటాలియన్ కానిస్టేబుల్ కు ఎంపికై శిక్షణ కూడా పూర్తి చేసుకున్నారు.. కొంతకాలం డ్యూటీ చేసి తదుపరి కానిస్టేబుల్ పరీక్షలో ఏ.ఆర్ . కానిస్టేబుల్ ఎంపికై ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో పనిచేస్తున్నాడు. పెద్ద కుమారుడు సందీప్ వివాహం తన తమ్ముడు కుమార్తె ఐదేళ్ల క్రితం మేన కోడలితో వివాహం చేశారు.




చిన్న కుమారుడు హరీష్‌కు ఇంకా వివాహం కాలేదు. కుట్టు మిషన్ కుడుతున్న సమయంలో మొదట్లో తన భర్త లేదని కొంతమంది అవహేళనలాగా చూశారని.... అయినా మొక్క వోని ధైర్యంతో తాను ఎవరు ఏమనుకున్నా అదే జీవనాధారంగా బ్రతకానని ఆవేదన వ్యక్తం చేసింది. తన కుట్టు మిషన్ తో మరో నాలుగు కుట్టు మిషన్లు ఏర్పాటు చేసుకొని ఇప్పటికి సుమారు 500 మంది విద్యార్థులకు మహిళలకు, కుట్టుమిషన్ నేర్పించానని చెప్పుకొచ్చారు. కుట్టు మిషన్ మూడు నెలలు నేర్పితే మొదట్లో 2500 రూ..ఒక్కొక్కరు ఇచ్చేవారని... తదుపరి కాలానుగుణంగా 7500 రూ.. తీసుకున్నానని చెప్పారు. ప్రస్తుతం వెన్నుముక నొప్పితో బాధపడుతున్నాని తద్వారా కుట్టు మిషన్ ఇతరులకు నేర్పించలేక పోతునట్లు చెప్పారు..భర్త మరణించి 23ఏళ్లు అవుతున్నప్పటికి. అదే మనోధైర్యంతో ముందుకు సాగుతూ తన కుట్టు మిషన్ లతో తో పాటు మ్యాచింగ్ సెంటర్ ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు.. ఏది ఏమైనా భర్తను కోల్పోయిన తమ ఇద్దరు పిల్లలను ఓ స్థాయికి తీసుక వచ్చిన పుష్పకు "వార్త వేదిక సూర్య" దినపత్రిక అల్ ది బెస్ట్ తెలియజేస్తుంది.







## భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 07 (వార్త వేదిక సూర్య):** మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుంది. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళా సాధికారతకు తోడ్పడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, కలక్టరేట్ ఏఓ జగన్మోహన్ ప్రసాద్ తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల పాత్ర చాలా ముఖ్యమైనదని, మహిళలకు పెద్దపీట వేస్తుందని, మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో ముందు,ఉన్నారని, సమానత్వం, మహిళా సాధికారత, సాధిం చాలనీ, మహిళల సమాన హక్కులను కల్పించాలన్నారు. సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని, విద్య, ఉపాధి వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఒక మహిళ విజయవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, మహిళల మేధాశక్తి చాలా గొప్పదన్నారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగ మించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు. మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు.

రెవిన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాజం, కుటుంబం నిజమైన అభివృద్ధి చెందాలంటే మహిళల చేతుల్లోనే ఉంటుందని అన్నారు. మహిళలు దేశాన్ని నిర్మించారని, దేశ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నారు అన్నారు. అమ్మ ఒక రోల్ మోడలని, తల్లిలో ఒక నాయకురాల్ని చూస్తామని తెలిపారు. మన జిల్లాలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి కలెక్టర్‌కి విధుల పట్ల సహకారం అందించాలన్నారు. కృత్రిమ మేధస్సు, డిజిటల్ రంగాలలో మరింత ప్రోత్సాహం అవసరమని అన్నారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి, 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్య విజ్ఞానంతో ముందుకు వెళ్తున్నారని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు.

జేఏసీ చైర్మన్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు శక్తివంతంగా ఆత్మస్థైర్యముతో ముందుకు వెళ్తున్నారని, అన్ని రంగాల్లో మహిళలకు పురుషులతో పాటు సమాన హక్కులు కల్పించడం జరిగిందన్నారు. జిల్లా ను అభివృద్ధి పదంలో ముందుకు



తీసుకెళ్లడానికి తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆటల పోటీ లలో గెలుపొందిన మహిళ ఉద్యోగులకు బహుమతుల ప్రధానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి కలెక్టరేట్ లో రోజు పారిశుధ్యం చేస్తున్న మహిళా సిబ్బందిని కలెక్టర్ ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, టిజిఓ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ ప్రసాద్, టిజిఓ జనరల్ సెక్రటరీ కవిత, సెక్రటరీ ఖదీర్, నాన్ గెజిటెడ్ ట్రెజరర్ శ్రీకాంత్, శ్రీనివాస్ , చైతన్య, జిల్లా కోశాధికారి సంపూర్ణ, జిల్లా అధికారులు, అన్ని శాఖల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లివాడ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

**రామన్నపేట,మార్చి 07 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం పల్లివాడ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్ర వారం రోజు విద్యార్థులే ఉపాధ్యాయులయ్యి ఎమ్మెల్యే, కలెక్టర్, ఎంపీడీవో, డీఈవో, ఎంఈఓ , టీచర్లుగా మారి ఒకరోజు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తమ పాలనా దక్షతలను చాటి అబ్బురపరిచారు. కలెక్టరుగా అక్షిత, ఎమ్మెల్యే గా చరణ్, హెచ్ ఎం గా సీతు, డీఈవో గా శివమణి సమస్యలపై చర్చించి తోటి టీచర్లకు సూచనలందించారు. అనంతరం ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల



ప్రధానోపాధ్యాయులు సుధారాణి మాట్లాడుతూ ఈ దేశం భవిష్యత్తు నిర్మించడంలో నేటి విద్యార్థులు రేపటి పౌరులయిన మీరందరూ జన్మ భూమికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఘనీరాం, రఘురాంరెడ్డి, పాల్వంచ హరికిషన్, జయశ్రీ, నిర్మలదేవి, కృష్ణయ్య, భూపాల్, లలిత, మధుబాబు, విద్యా వాలంటీర్లు, పాఠశాల సిబ్బంది విద్యారులు తదితరులు పాల్గొన్నారు..

రామన్నపేట MPDO యాకూబ్ నాయక్ పల్లివాడ పాఠశాలను సందర్శించి వంట ఏజెన్సీలందించే మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించిసంతృప్తి వ్యక్తం చేసి అనంతరం విద్యార్థి ఉపాధ్యాయులను కూడా అభినందించారు. వీరివెంట ఎంపీ ఓ రవూఫ్ అలీ, ఏపీవో వెంకన్న, కార్యదర్శి శిరీష ఉన్నారు.

## రామన్నపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 07 (వార్త వేదిక సూర్య):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా సీనియర్ సివిల్ జడ్జి ఎం ఉషశ్రీ మరియు జూనియర్ సివిల్ జడ్జి ఎస్ శిరీష ను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు తమ హక్కులను వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా సమాజంలో మహిళ యొక్క స్త్రీ గొప్పతనాన్ని కొనియాడారు మహిళలు అన్ని రంగాలలో ముందుకు ఉండాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఏ మజీద్, సీనియర్ న్యాయవాదులు జినుకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంత్ గౌడ్, కే రామదాసు, అశోక్, నకిరెకంటి మొగులయ్య, మామిడి



వెంకట్ రెడ్డి, యాదాసు యాదయ్య, జనుకల సాయిరాం, అమనుల ఖాన్, దంతూరి సత్తయ్య, సుక్క శ్రవణ్ కుమార్, నోముల స్వామి,



నూతి రమేష్, కోర్టు సూపరింటెంట్స్ మరియు సిబ్బంది మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ఆశా వర్కర్‌పై అత్యాచారానికి పాల్పడ్డ నిందితున్ని కఠినంగా శిక్షించాలి

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ**



**నల్లగొండ జిల్లా బ్యూరో,మార్చి 07 (వార్త వేదిక సూర్య):** జగిత్యాలలో ఆశా వర్కర్‌పై అత్యాచారానికి పాల్పడ్డ నిందితునిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బాధితురాలికి న్యాయం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాలలో ఆశ వర్కర్ విధులు ముగించుకుని వస్తున్న సందర్భంలో అత్యాచారాని కి ఒడిగట్టిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని అత్యాచారానికి పాల్పడిన నిందితునిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి బాధితురాలికి న్యాయం చేయాలని ఆశా వర్కర్ కు ఇంటి స్థలంతో పాటు ఇల్లు ఇల్లు నిర్మించి బాధితురాలికి నష్టపరిహారంగా కింద ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్ లకు రక్షణ కల్పించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. మెడికల్ డిపార్ట్మెంట్ నుండి కూడా కొంత ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.అత్యాచారాలకు కఠిన శిక్షలు పడేవిధంగా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండ తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రెండు రోజులు ముందే ఇలాంటి సంఘటనలు జరగడం మహిళలకు ఏ పాటి రక్షణ ఉందో అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## గాలి వెంకటమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించిన గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్గొండ జిల్లా బ్యూరో,మార్చి 07 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వ్యక్తిగత సహాయ కార్యదర్శి విశ్వరాంప్రసాద్ తల్లి గాలి వెంకటమ్మ శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటలకు నల్గొండ పట్టణం హైదర్ ఖాన్ గూడ లోని వారి స్వగృహంలో స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలియగానే తెలంగాణ శాసన



మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , తెలంగాణ డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి , వారి నివాసానికి వెళ్లి వెంకటమ్మ పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .

## పద్మశాలి మహా సభను విజయవంతం చేయాలి

**పద్మశాలి మహా సభ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు**

**నాంపల్లి, మార్చి 07 (వార్త వేదిక సూర్య):** హైద్రాబాద్ లో ఈ నెల 9న నిర్వహించే అఖిల భారత పద్మశాలి 17 వ మహా సభను వియవంతం చేయాలనీ ఆ సంఘం మండల అధ్యక్షుడు కోట రఘునందన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లో మహా సభ కు



సంభందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతు హైద్రాబాద్ లోని నాంపల్లి లో గల ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఈ మహ సభను పద్మశాలి లు అధిక సంఖ్యలో పాల్గొన్నలని అన్నాను. ఈ కార్యక్రమంలో గొలి కృష్ణ, సంఘం గణేష్, గుర్రం శ్రీరాములు, బరతయ్య, వెంకటేశ్వర్లు, గణేష్, కిరణ్, తదితరులున్నారు.

## చిన్నారి హేమిమాని ఆశీర్వదించిన రవన్న

**నాంపల్లి మార్చి 7 న్యూస్: (వార్త వేదిక సూర్యా):** నాంపల్లి మండలం దామెర గ్రామానికీ చెందిన పుదరి కృష్ణ - రమణ ల కుమార్తె హేమిమా మొదటి పుట్టిన రోజు వేడుక రాగన్నగూడ లోని యం వి కన్వెన్షన్ హాల్ లో జరిగింది, ఈ కార్యక్రమానికి నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గారు పాల్గొని



చిన్నారిని ఆశీర్వదించారు. విరితో పాటు పుదరి యాదయ్య,నక్క శ్రీనివాసులు, దామెర, సహదేవ్,బుషిపక నరసింహ తదితరులు ఉన్నారు.



**నూతన వదువువరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యానాయక్**

## శేషమ్మగూడెంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నల్లగొండ టౌన్, మార్చి 7 (వార్తా వేదిక సూర్య):** ఎస్టీ కాలనీ శేషమ్మగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మరి విద్యా బోధన చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓగా ఆయేషా , ఎం ఈ ఓ గా రేహాన్, ప్రధానోపాధ్యాయులుగా శ్రీరామ్, ఇంగ్లీష్ టీచర్‌గా ప్రణీత్ ,తెలుగు టీచర్ గా అఫీయ, మ్యాథ్స్ టీచర్ గా ధనుష్ బాధ్యతలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. పాఠశాల విధులు నిర్వహించడం ఆనందంగా వుందని, టీచర్స్ యొక్క కష్టం మాకు అర్థమయ్యిందని, ఉపాధ్యాయుల భాధ్యత గొప్పదని కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయురాలు జి. సునీత మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల వల్ల పిల్లల్లో నాయకత్వ



లక్షణాలు, ఆత్మవిశ్వాసము పెరుగుతాయని,విద్యార్థుల్లో మంచి క్రమశిక్షణ, ఒక మంచి మనిషిగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమం తోడ్పడుతుందని,ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఉత్తమ గురువుగా తయారు కావడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులను టీచర్లుగా చూస్తుంటే మాకు భలే ముచ్చటగా అనిపించిందని,వారు చిన్నారి టీచర్లుగా చూడటానికి ముద్దుగా, వుండి పాఠాలు చెప్పడం ఆనందంగా అనిపించిందని, టీచర్ పాత్ర పోషించడం వల్ల వారికి మా యొక్క విలువ బాగా అర్థమైందని అనుకుంటున్నాను.. ఇది వారికి భవిష్యత్తులో ఉపయోగపడు తుందని అనుకుంటున్నాను అన్నారు.ఉపాధ్యాయురాలు జి.మౌనిక మాట్లాడుతూ..విద్యార్థులను టీచర్లు గా చూడటానికి ముద్దుగా, ఆనందంగా వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు జి. సునిత,మౌనిక విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట

**నల్లగొండ జిల్లా బ్యూరో,మార్చి 07 (వార్త వేదిక సూర్య):** ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ అన్నారు. శుక్రవారం సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా నల్లగొండ మండలం జి కే అన్నారం గ్రామంలో ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్నా 2500 ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. పేదలకు ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇండ్ల స్థలం ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని తెలిపారు. ఇందిరమ్మ అభయ హస్తం కొద్దిమందికి మాత్రమే లబ్ధి చేకూరిందని ఉపాధి కార్డు ఉన్న భూమిలేని నిరుపేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 20 రోజులు పనికి పోలేదు అనే సాకుతో నిరుపేదలను వదిలేస్తున్నారని అన్నారు. నేటికీ నూతన పెన్షన్లు అర్హత ఉన్నప్పటికీ ఇవ్వడం లేదని, ప్రజలు తెలియజేశారని చెప్పారు. ప్రజా సమస్యలపై జిల్లా వ్యాప్తంగా సర్వేలు నిర్వహిస్తున్నామని సమస్యల ఆధారంగా ఆందోళన పోరాటాలు ఉంటాయని తెలియజేశారు. ఇప్పటికి నాలుగు వేల రూపాయల పింఛన్లు 6000 వికలాంగుల పింఛన్లు కొత్త పింఛన్లు ఇవ్వ లేదు కాబట్టి ఈనెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు వేలాది మంది ప్రజలు పాల్గొనాలని ఐద్వామహిళా సంఘం, రైతు సంఘం. వ్యవసాయ కార్మిక సంఘం.కల్లుగీత కార్మిక సంఘం తెలియజేయడం జరిగింది



ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ ఐద్వా గ్రామ శాఖ కార్యదర్శి భాగ్యమ్మ, సునీత అందాలు నారాయణమ్మ రాములమ్మ అరుణమ్మ గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వేరుశెనగ మరియు కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ ,మార్చి 07 (వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వేరుశెనగ మరియు కందులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా ఈ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలను పంట రుణమాఫీ కోసం ఖర్చు చేసి సంపూర్ణంగా రుణమాఫీ చేశామని అన్నారు. ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందన్నీ కొనుగోలు కేంద్రాలలో రైతులు వారి పంటలను అమ్మి సరైన గిట్టుబాటు ధర పొందాలని సూచించారు.

ఈ అవకాశాన్ని రైతులు, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.రైతు భరోసా పథకం కింద రైతులకు ఇవ్వాల్సిన 6000 రూపాయల చొప్పున ప్రభుత్వం రైతుల అకౌంట్లో జమ



చేస్తున్నాం అని వెల్లడించారు. వేరుశనగ పంట మరియు కందులకు గిట్టుబాటు ధరతో పాటు కొనుగోలు లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని,ఎక్కడ కూడా జాప్యం చేయకుండా కొనుగోలు జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ



మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వెణుధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు మేకల శ్రీనివాస్ ,గోవింద్ యాదవ్, బిక్కు నాయక్, మాజి వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ లాలు నాయక్, నారాయణ, మార్కెట్ సెక్రెటరీ కిరణ్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మస్థైర్యంతో నేర్చుకుంటే మహిళలు రంగాల్లో ముందుకు రాణిస్తారు

**నల్లగొండ జిల్లా బ్యూరో,మార్చి 07 (వార్త వేదిక సూర్య):** ఆత్మస్థైర్యంతో తగిన సమయంలో ప్రతిది నేర్చుకుంటే అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తారని సఖి కేంద్రం కో ఆర్డినేటర్ ఎం. సునీత, సఖి కేంద్రం కౌన్సిలర్ నాగమణి చెప్పారు. శుక్రవారం నాడు అంతర్జాతీయ మహిళ దినోత్సవమును ఎంవియన్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎం. సునీత, నాగమణి మాట్లాడుతూ పురుషులతో సమానంగా మనం కూడా అన్ని రంగాలలో ముందుకు వెళ్లుతున్న కూడా నేటికి లింగవివక్షత కొనసాగుతుందన్నారు. ఉద్యోగాలకు ప్రిపరేషన్ అవుతున్న అభ్యర్థులు సమయం వృధా చేయకుండా ఇష్టంగా చదవడం ద్వారా మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామని తెలిపారు. ఏ చిన్న అవకాశం దొరికిన దానిని ఉపయోగించుకొని ఎంచుకున్న గమ్యానికి చేరుకోవాలని ఇచ్చారు. ప్రభుత్వాలు మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలను అన్ని రకాలుగా ప్రోత్సహించాలని కోరారు. మహిళలు స్వశక్తితో ఆర్థికంగా నిలబడినపుడే అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతారన్నారు. స్వయంశక్తితో ఆర్థికంగా ఎదిగినపుడే మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లుతారని తెలిపారు. ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రజలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. ప్రతి యువతి, మహిళ ట్కెలరింగ్ తోపాటు బ్యూటీషియన్,




చిన్నచిన్న వ్యాపారాల్లో నైపుణ్యం పెంచుకుంటే ఆర్థికంగా తమ కుటుంబానికి సహాయపడుతుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అభివృద్ధిలోకి రావాలని విద్యార్థి, నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వహణ కార్యదర్శి పి. నర్సిరెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థలతోపాటు చట్టసభలలో కూడా మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వాలను కోరారు. సమాజంలో నేటికి మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలతోపాటు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచేందుకు, ఆత్మ రక్షణకు కరాటేలో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. సుగర్, బిపి,



మూర్ఛ, పక్షవాతం రోగులకు ప్రతినెల మూడో అధివారం మందులు ఇస్తున్నట్లు చెప్పారు. ఇంకా ఈ గ్రంథాలయాన్ని కంప్యూటర్స్‌తో కూడిన డిజిటల్ ల్కెబ్రరీగా తీర్చిదిద్దనున్నట్లు వివరించారు. వీటితో పాటు గ్రూపు2, బ్యాంక్ పిఒఎస్, డిఎస్సీ అభ్యర్థులకు అవగాహన కల్పించనున్నామని తెలిపారు. పేద విద్యార్థులు, నిరుద్యోగ యువతి యువకులకు మరియు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా తమ ట్రస్టు పనిచేస్తుందన్నారు. వేసవి కాలంలో కంప్యూటర్, కరాటే, ట్కెలరింగ్, చిత్రలేఖనం, డ్యాన్ నేర్పించనున్నట్లు చెప్పారు. మాసంస్థ ఇచ్చే అన్ని రకాల శిక్షణా కార్యక్రమాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్యాకల్టీ పి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- **పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభిందనీయం.**
- **పోలీస్ శాఖ తరపున మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.**
- **జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్**

**నల్లగొండ జిల్లా బ్యూరో. మార్చి 7,(వార్త వేదిక సూర్య):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆయన సతీమణి పూజ , మహిళా పోలీస్ అధికారుల తో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ పోలీసు శాఖలో మహిళా అధికారులు కుటుంబ బాధ్యతలు చూసుకుంటూ పురుషులతో సమానంగా విధులు నిర్వహిస్తున్ననందుకు ఎంతో గర్వకారణం



అన్నారు.పోలీస్ శాఖ తరుపున మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సూపరెంటెంట్ సవిత, మహిళా ఎస్ఐలు మమత, శ్రావణి, విజయబాయి,మరియు మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు కూడా ఒక రోజు దినోత్సవం ఉండడం సంతోషకరం : తహసీల్దార్ పద్మ

**సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం : డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్**

**నల్లగొండ టౌన్, మార్చి 7 (వార్తా వేదిక సూర్య):** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి వై ఎఫ్ ఐ)ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కనగల్ లో తహసీల్దార్ పద్మ గారికి శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ.. నేటి ప్రస్తుత సమాజ అభివృద్ధిలో మహిళా పాత్ర కీలకం అన్నారు. అన్ని రంగాలలో నేడు మహిళలు రాణిస్తునారు, సావిత్రి బాయి పూలే, మల్లు స్వరాజ్యం, ఐలమ్మ, కెప్టెన్ లక్ష్మి సెహగల్ లాంటి ఎందరో మహిళలు అనేక రంగంలో రాణించి ఆదర్శంగా నిలిచారు. మండలంలో తహసీల్దార్ కూడ మహిళా కావడం గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పద్మ మాట్లాడుతూ.. డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం రోజు సన్మానించినందుకు ధన్యవాదములు తెలిపారు. 1978నుండి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాము. మహిళాలకు కూడ ఒక రోజు దినోత్సవం ఉండడం సంతోషకరం అన్నారు. నేడు మహిళా రక్షణ కొరకు అనేక చట్టాలు వచ్చాయన్నారు.పొక్సో, నిర్భయ, గృహ హింస నిరోధక చట్టం, టోల్ ఫ్రీ నెంబర్, దిశా యాప్ తదితర చట్టాల పట్ల మరింత అవగాహన కల్పిస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పార్వతమ్మ డి వై ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి



మహమ్మద్ ఆక్రమ్, డి వై ఎఫ్ ఐ కనగల్ మండల నాయకులు నాగార్జున, సతీష్, శ్రవణ్, అనిల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.






## గుండ్రాంపల్లి వికాస్ హైస్కూల్లో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

**చిట్యాల మార్చి 7,(వార్తా వేదిక సూర్య):** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని వికాస్ హైస్కూల్ లో ఘనంగా సపరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులయ్యి ఎమ్మెల్యే.కలెక్టర్, ఎంపీడీఓ, డీఈవో, ఎం ఈ ఓ , టీచర్లుగా మారి ఒకరోజు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తమ పాలనా దక్షతలను చాటి అబ్బురపరిచారు. అనంతరం ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం జరిగింది. ప్రిన్సిపాల్ గరిషే వెంకటేశం మాట్లాడుతూ ఈ దేశం భవిష్యత్తు నిర్మించడంలో నేటి విద్యార్థులు రేపటి పౌరులయిన మీరందరూ జన్మ భూమికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , కేరళ నాస్. నామ శ్రీనివాస్. చెరుకుపల్లి దామోదర్. నక్కిర్తి అలివేలు. పాఠశాల సిబ్బంది విద్యారులు తదితరులు పాల్గొన్నారు..

## బచ్‌పన్ ప్రైమరీ స్కూల్లో ఉమెన్స్ డే సెలబ్రేషన్స్

**- రాష్ట్ర మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**

**చౌటుప్పల్, మార్చి 7 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల పట్టణ కేంద్రంలోని బచ్పన్ ప్రైమర్ స్కూల్లో ఉమెన్స్ డే సెలబ్రేషన్ ఏర్పాటు చేయడం తెలంగాణ




రాష్ట్ర మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ మండల అధ్యక్షురాలు శ్రీమతి వెన్ రెడ్డి సంధ్య, మాజీ కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, కామిశెట్టి శైలజ భాస్కర్, డాక్టర్ అలివేల గారు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వేనారెడ్డి


**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 7 (వార్త వేదిక సూర్య):**



సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా టిపిసిసి సభ్యులు కొప్పుల వేనారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ ,కమిటీ సభ్యులను కూడా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించడం శుభ పరిమాణం..

**నాంపల్లి,మార్చి,07(వార్త వేదిక సూర్యా):** మహిళలు అన్ని రంగాలలో రాణించడం శుభ పరిమాణం అని జిహెచ్ఎం శ్రీనివాసరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పునస్కరించుకొని శుక్రవారం మండలంలోని ముష్టిపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించినారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న మహిళలను గౌరవించడం అని గుర్తు చేశారు. ఈ నేపథ్యం మొదట 1911లో జర్మనీ స్విట్జర్లాండ్ నిర్వహించగా 1975 నుండిఐక్యరాజ్యసమితి



ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు పురుషుల కంటే తక్కువ కాదని ,అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. జడ్పీ హైస్కూల్లోని మహిళా ఉపాధ్యాయులు రమాదేవి, రాజేశ్వరి, ఝాన్సి ప్రాథమిక పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయుని మహితను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ శ్రీధర్ రెడ్డి ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, వీరయ్య ,దామోదర చారి ,విష్ణు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# సృష్టికి మూలమే స్త్రీ... గౌరవించడం బాధ్యత




### మార్చి 08, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలతో...

సృష్టికి మూలం స్త్రీ అంటారు. మహిళా అనే వారు లేకుంటే మానవ జీవ వ్యవస్థ కనుమరుగు అవుతుంది. అలాంటి స్త్రీ ల పట్ల పూర్వం నుండి ఇప్పటి వరకు మార్పుగా వస్తున్న పరిస్థితులు కాలానికి, వ్యవస్థలకు అనుకూలంగా మార్పు చెందుతూ వస్తున్నాయి. మార్పులో భాగమే ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం.




అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేది మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ విజయాలను జరుపుకునే ప్రపంచ దినోత్సవం గా పేర్గాంచింది. ఆ రోజు లింగ సమానత్వానికి వేగవంతం చేయడానికి చర్య తీసుకోవడానికి పులుపునిస్తుంది.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతీ సంవత్సరం మార్చి 8న జరుపుతారు. ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సొవియట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైంది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచ వ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజిక హక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారు. ఈ రోజున కొంతమంది వంకాయ రంగు రిబ్బనులు ధరిస్తారు.

### చరిత్ర

ప్రారంభంలో మహిళా దినోత్సవం వేరు వేరు తేదీలలో ఆచరించబడింది. చికాగోలో 1908 మే 3న, న్యూయార్క్ లో 1909 ఫిబ్రవరి 28న జరిగాయి. 1910 ఫిబ్రవరి 27 రెండవ అంతర్జాతీయ సామ్యవాద సమావేశానికి ముందుగా 1910 ఆగస్టులో అంతర్జాతీయ మహిళా సమావేశం కోపెనహాగెన్ లో జరిగింది. అమెరికా సామ్యవాదులచే ఉత్తేజితులై, జర్మన్ సామ్యవాది లూయిస్ జియట్జ్ వార్షిక అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలని ప్రతిపాదించగా సహ జర్మన్ సామ్యవాది క్లారా జెట్కిన్ సమర్థించారు. 17 దేశాల నుండి వచ్చిన 100 మహిళలు మహిళలకు ఓటుహక్కుతో పాటు సమానహక్కులు సాధించడానికి సరియైన వ్యూహమని అంగీకరించారు. మరుసటి సంవత్సరం 1911 మార్చి 19న పది లక్షల మంది పైగా ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాలలో అదే రోజును మహిళా దినోత్సవం ఆచరించారు. ఆస్ట్రో-హంగేరియన్ రాజ్యంలో 300 పైగా ప్రదర్శనలు జరిగినట్లు చరిత్ర లు చెపుతున్నాయి. వియన్నాలో రింగ్ స్ట్రాసెలో ప్రదర్శన చేశారు. మహిళలు ఓటుహక్కు, ప్రభుత్వ పదవుల హక్కు అడిగారు. ఉపాధిలో లింగ విచక్షణ పద్ధతులను ప్రతిఘటించారు. అమెరికాలో ఫిబ్రవరి చివరి ఆదివారం నాడు మహిళా దినోత్సవం జరుపుకుంటూనే ఉన్నారు. 1922 నుంచి చైనా వారు, 1936 నుంచి స్పానిష్ వారు దీనిని అధికారికంగా ప్రకటించుకున్నారు. 1949 అక్టోబర్ 1 లో చైనా పీపుల్స్ రిపబ్లిక్ ఏర్పడినది. వారి రాష్ట్రీయ మండలి డిసెంబరు 23న, మార్చి ఎనిమిదిని అధికారిక దినంగా ఉత్తర్వులిస్తూ, చైనా మహిళలకి ఆ రోజు సగం సెలవు ప్రకటించింది. అప్రాచ్య దేశాల్లో, 1977 తరువాత అంతర్జాతీయ మహిళా దినోత్సవం బహుళ ప్రాముఖ్యత సంతరించుకుంది. అప్పుడు మార్చి 8ని మహిళా హక్కులు, ప్రపంచ శాంతి దినంగా ప్రకటించాలని యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ పిలుపునిచ్చింది. 1980 దశకంలో రినీ కోట్ అనే చరిత్రకారిణి అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఆవిర్భావం గురించి పరిశోధ చేశారు.

### భారతదేశంలో మహిళా హక్కుల పోరాటం

భారతదేశంలో తొలిగా అహ్మదాబాద్ లో అనసూయా సారాభాయ్ టెక్స్‌టైల్ లేబర్ అసోసియేషన్ అనే పేరుతో కార్మికసంఘం ప్రారంభించింది. భారత కార్మిక ఉద్యమంలో కార్మిక స్త్రీలను సంఘటితం చేసిన మహిళా నేతలలో సుశీలా గోపాలన్, విమలా రణదివే, కెప్టెన్ లక్ష్మి సెహగల్, అహల్యారంగ్నేకర్, పార్వతీకృష్ణన్ ప్రముఖులు కలిసి ఉద్యమం చేపట్టారు. ఈ పోరాటాల ఫలితంగానే స్వాతంత్ర్యం తరువాత కార్మికుల బ్రతుకులు మెరుగయ్యాయి.

కార్మికుల పని పరిస్థితులు, వేతనాలు, మహిళా కార్మికుల గురించి చట్టాలను చేయబడినవి. 1991లో ప్రారంభమైన సరళీకరణ విధానాల ప్రభావంవలన ప్రైవేటు రంగం బలపడడంతో మహిళా కార్మికుల చట్టాల అమలు కుంటుబడుతున్నది దీనికి వ్యతిరేకంగా పోరాటాలలో మహిళలు పాల్గొనడం, నేతృత్వం వహించడం మెరుగుపడవలసివుంది.

### యుఎస్ఎలో అధికారిక గుర్తింపు

మానవహక్కుల ఉద్యమకారిణి, నటి బేతా పోజ్నియక్ మహిళా దినోత్సవంగా అధికారిక గుర్తింపును, ప్రభుత్వ సెలవుదినాన్ని సాధించేందుకు లాస్ ఏంజిల్స్ నగరానికి మేయరు, కాలిఫోర్నియా రాష్ట్ర గవర్నర్, యునైటెడ్ స్టేట్స్ కాంగ్రెస్ సభ్యులతో కలిసి కృషి చేశారు. 1994లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా గుర్తించేలా బిల్లును రూపొందించడం ద్వారా సాకారం చేశారు.

### మహిళా ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు దినం

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 2022 మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉద్యోగులకు తెలంగాణ సర్కారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక సెలవు ప్రకటించింది. కేంద్ర సాంస్కృతిక శాఖ మహిళలకు భారత పురావస్తు విభాగం పరిధిలో ఉండే అన్ని ప్రాచీన కట్టడాలను ఈ రోజున ఉచితంగా సందర్శించే అవకాశాన్ని కల్పించింది.

### అంతర్జాతీయ మహిళా దినోత్సవమునకు ఐక్యరాజ్య సమితి అధికారిక నేపథ్యములు

### 2011 అంతర్జాతీయ మహిళా దినోత్సవం

2011 అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆఫ్ఘన్ మహిళలతో యుఎస్ ఆర్మీ అధికారిణి, లుటినెంట్ కర్నల్ పామ్ మూడీ సుమారు వందకు పైగా దేశాలలో ఈ దినోత్సవం జరుపుకున్నారు. 2011 మార్చి 08 న ఈ దినోత్సవ వేడుకలు 100 వసంతాలు పూర్తి చేసుకున్నాయి. యుఎస్ లో అధ్యక్షుడు బరాక్ ఒబామా 2011 మార్చిని "మహిళల చారిత్రక మాసం"గా ప్రకటించారు. దేశ చరిత్ర నిర్మాణంలో మహిళల పాత్రని గుర్తించాలని అమెరికన్లకు పిలుపునిచ్చారు. రాజ్య కార్యదర్శి హిల్లరీ క్లింటన్ ఈ సందర్భంగా "100 మహిళల ఇన్నియేటివ్ అంతర్జాతీయ ఎక్స్ఛేంజెస్ ద్వారా మహిళలు, బాలికల సాధికారత", ఈ దినోత్సవాన్ని పునస్కరించుకుని ప్రారంభించారు. ఇదే సందర్భంలోనే ఐసిఆర్సి మహిళలపై జరుగుతున్న అత్యాచార, లైంగిక వేధింపులని అరికడుతూ తీసుకుంటున్న నివారణ చర్యలపై ఎటువంటి జాప్యం చేయకూడదని తమ రాజ్యాలకు పిలుపునిచ్చారు. పాకిస్థాన్ లో పంజాబ్ ప్రభుత్వం వారు గుజ్రాన్ వాలా లింగ సంస్కరణా కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 2011 మహిళా దినోత్సవాన్ని గిఫ్ట్ యూనివర్సిటీ గుజ్రాన్ వాలాలో ఘనంగా నిర్వహించారు. షాజియా అష్ఫాగ్ మత్తు, జిఆర్ఎపి అధికారి ఈ వేడుకల్ని చక్కగా నిర్వహించారు.

ఆస్ట్రేలియా ఈ సందర్భంగా 20 సెంట్ల నాణేన్ని 100 వసంతాల మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విడుదల చేసింది. ఈజిప్ట్‌లో మాత్రం ఈ దినం విషాదాన్నే మిగిల్చింది. తాహిర్ స్క్వేర్ లో హక్కుల కోసం నినదిస్తున్న మహిళల్ని పురుష సమూహాలు చెదరగొట్టాయి. ఇదంతా పోలీసు, మిలిటరీ బలగాల కళ్లెదుటనే జరిగింది.

దినోత్సవాన్ని మొదటిసారి ప్రభుత్వ సెలవు దినంగా గుర్తించింది 2020 అంతర్జాతీయ మహిళా దినోత్సవం కోసం ఐక్యరాజ్యసమితి ఇతివృత్తం 'నేను జనరేషన్ సమానత్వం': మహిళల హక్కులను గ్రహించడం '. కోవిడ్ - 19 మహమ్మారి ఉన్నప్పటికీ, లండన్, పారిస్, మాడ్రిడ్, బ్రస్సెల్స్, మాస్కో, ఇతర యూరోపియన్ నగరాల్లో వీధి కవాతులు జరిగాయి. ఇస్లామాబాద్‌లోని ఔరత్ మార్చ్ రాళ్ల దాడి వల్ల దెబ్బతింది. దీనిని ఇస్లామిక్ అని నిషేధించే ప్రయత్నం విఫలమైంది. కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెకెక్‌లో ముసుగు వేసుకున్న పురుషులు కవాతుపై దాడి చేసిన కొద్దిసేపటికే పోలీసులు డజన్ల కొద్దీ కవాతులను అదుపులోకి తీసుకున్నారు.

### భారతదేశంలో మహిళల కోసం చట్టాలు

భారతదేశంలో కుటుంబ విషయాలు, క్రిమినల్ నేరాలు, ఉద్యోగ పరిస్థితులు మరియు ఆస్తి యాజమాన్యం వంటి అంశాలలో మహిళల హక్కులను పరిరక్షించే చట్టాలు ఉన్నాయి. మన రాజ్యాంగం మహిళల రక్షణ మరియు పురోగతిని నిర్ధారించే హక్కులను అందిస్తుంది.

- గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం-2005
- వరకట్న నిషేధ చట్టం-1961
- పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు (నివారణ, నిషేధం మరియు పరిష్కారం) చట్టం-2013
- వైద్యపరంగా గర్భస్రావం చట్టం-1971
- ప్రసూతి ప్రయోజన చట్టం-1961
- సమాన వేతన చట్టం-1976
- బాల్య వివాహాల నిషేధ చట్టం-2006
- హిందూ వారసత్వ చట్టం-1956
- మహిళల అసభ్య ప్రాతినిధ్యం (నిషేధం) చట్టం-1986
- జాతీయ మహిళా కమిషన్ చట్టం-1990

**ఆర్టికల్ 39(ఎ)**

మహిళలతో సహా అన్ని పౌరులకు ప్రాథమిక స్థాయి శ్రేయస్సును నిర్ధారించడానికి విధానాలను రూపొందించడం మరియు అమలు చేయడం.

**ఆర్టికల్ 300(ఏ)**

మహిళలకు ఆస్తిని కలిగి ఉండే స్వేచ్ఛను కల్పించడం, ఆస్తులను కలిగి ఉండే మరియు కలిగి ఉండే హక్కును నిర్ధారించడం.

**ఆర్టికల్ 42**

మహిళల శ్రేయస్సు మరియు పని-జీవిత సమతుల్యతను కాపాడుకోవడానికి వారికి ప్రసూతి సెలవులు మరియు ఇతర పని హక్కులను అందించడం.

**చట్టాలు 73 మరియు 74 (1992)**


పంచాయతీలు (స్థానిక స్వపరిపాలన సంస్థలు) మరియు నగర మండలిలలో మహిళలకు 33 శాతం కోటా తప్పనిసరి చేయడం, మహిళల రాజకీయ భాగస్వామ్యం మరియు ప్రాతినిధ్యాన్ని ప్రోత్సహించడం.

**ఆర్టికల్ 39(డి)**

సమాన పనికి సమాన వేతనం హామీ ఇవ్వడం, పురుషులు మరియు మహిళలు న్యాయమైన వేతనం పొందేలా చూడటం.

**ఆర్టికల్ 51A(ఇ)**

మహిళల పట్ల వివక్షతతో కూడిన అభిప్రాయాలు మరియు ఆచారాలను ఎదుర్కోవడం, సమానత్వం మరియు సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహించడం.



**- బత్తుల గణేష్, జర్నలిస్ట్**
**యాదాద్రి భువనగిరి జిల్లా**

## శ్రామిక మహిళ హక్కులకై ఉద్యమించాలి

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 07 (వార్త వేదిక సూర్య):** అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, శ్రామిక మహిళా జిల్లా నాయకురాలు కే విజయలక్ష్మి పిలుపునిచ్చారు.

శుక్రవారం దొడ్డి కొమరయ్య భవన్లో సీఐటీయూ నల్గొండ పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు శ్రమకు తగిన ఫలితం పొంద కుండా దోపిడీకి గురవుతున్నారని అన్నారు పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యాలు చెందాయని ఆరోపించారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లో ఆశా వర్కర్ పై జరిగిన అత్యాచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అత్యాచారానికి పాల్పడిన వారిని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల్లో మార్పులు తెచ్చి కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తుందని అన్నారు. మహిళలకు




ఉపాధి అవకాశాలు పెంచి కనీస వేతనాలు అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, అంగన్వాడి , మున్సిపల్ , పవర్ లూమ్ వివిధ రంగాలలో పనిచేస్తున్న మహిళ నాయకురాలు సరిత, ప్రమీల, ఎల్లమ్మ ,సుగుణమ్మ, శ్రీవాణి, లక్ష్మి, లావణ్య సరస్వతి సిఐటియు నాయకులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, ఆవుట రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సన్ రైస్ కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నాంపల్లి,మార్చి,07(వార్త వేదిక సూర్యా):**మండలంలోని పసునూరు గ్రామంలో సన్ రైస్ కాన్సెప్ట్ పాఠశాల నందు స్వపరిపాలనా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యా యులుగా, రాజకీయ నాయకులుగా, అధికారులుగా పలు హోదాలలో అభినయించి పలువురి ప్రశంసలు పొందారు. ఎమ్మెల్యేగా మదన్, డీఈవోగా స్పందన, ఎంఈఓ గా అనూష, ఎమ్మార్వో గా తేజశ్రీ పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలను సందర్శించి, రికార్డులు తనిఖీ చేశారు. పాఠశాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ షాన్వీతో కలిసి ముగింపు సమావేశంలో విద్యార్థినీ ,విద్యార్థులతో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించారు. పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలకృష్ణ, ప్రిన్సిపల్ యాదయ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





# జాలీగా కొత్తజంట

అక్కినేని నాగ చైతన్య, శోభితల వివాహం గత ఏడాది డిసెంబర్ 4న వైభవంగా జరిగింది. అన్నపూర్ణ స్టూడియోలోని ఏఎన్నార్ విగ్రహం ముందు ఇరు కుటుంబాల సమక్షంలో ఈ వివాహం జరిగింది. చైతూ, శోభితల వివాహానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలో సోషల్ మీడియాలో దాదాపు రెండు వారాల పాటు వైరల్ అయ్యాయి. పెళ్లికి ముందు జరిగిన కార్యక్రమాలు, పెళ్లి తర్వాత జరిగిన కార్యక్రమాలు ఇలా ప్రతి సందర్భంలోనూ వీరిద్దరి ఫోటోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొట్టాయి. తాజాగా మరోసారి వీరిద్దరి ఫోటో సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తూ తెగ వైరల్ అవుతోంది. అక్కినేని ఫ్యాన్స్ ఈ ఫోటోను తెగ షేర్ చేస్తున్నారు. నాగ చైతన్య, శోభిత చివరిసారిగా తండేల్ సినిమా ఈవెంట్ సందర్భంగా కనిపించారు. ఆ సమయంలో తీసిన ఫోటోలు, వీడియోలు సైతం వైరల్ అయ్యాయి. తాజాగా మరోసారి వీరిద్దరు ఒకే ఫ్రేమ్ లో కనిపించారు.

ఇటీవలే తండేల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని సొంతం చేసుకున్న నాగ చైతన్య విజయానందం లో ఉన్నారు. త్వరలోనే చైతూ కొత్త సినిమా షూటింగ్‌కి జాయిన్ కాబోతున్నారు. అంతకు ముందు భార్య శోభితతో కలిసి విదేశాలకు హాలీడే ట్రిప్‌కి వెళ్లినట్లు తెలుస్తుంది. అక్కడ సింపుల్‌గా నాగ చైతన్య, శోభిత ఇలా కూర్చుని తింటున్న ఫోటోలను క్లిక్ అనిపించారు. ఆ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్ అవుతోంది. స్టైలిష్ లుక్‌లో నాగ చైతన్య కనిపించగా, శోభిత సింప్లీ సూపర్ అన్నట్లుగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇద్దరి జోడీ చూడ చక్కగా ఉందని, వీరిద్దరూ కలకాలం సంతోషంగా జీవితాన్ని సాగించాలని కోరుకుంటూ పలువురు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తూ పోస్ట్‌లు చేస్తున్నారు.




# “దిల్ రూబా”తో సెలబ్రేట్ చేసుకుందాం : హీరో కిరణ్ అబ్బవరం

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా “దిల్ రూబా”. ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. “దిల్ రూబా” చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. “దిల్ రూబా” సినిమా ఈనెల 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ రవి మాట్లాడుతూ – “దిల్ రూబా” ట్రైలర్ కు మీరు ఇచ్చే రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది. ఒక ప్రొడ్యూసర్ గా, డిస్ట్రిబ్యూటర్ గా నాకున్న అనుభవంతో చెబుతున్నా “దిల్ రూబా” కిరణ్ అబ్బవరం కెరీర్ లో ఎప్పటికీ గుర్తుండిపోయే మూవీ అవుతుంది. 2019లో కిరణ్ నాకు ఈ కథ పంపించాడు. కథ బాగా నచ్చింది. అయితే ఇప్పటి ప్రేక్షకులకు సినిమాను గ్రాండియర్ గా చూపిస్తేనే ఆదరిస్తున్నారు. ఈ క్రమంలోనే సారెగమా వారితో అసోసియేట్ అయ్యాం. “దిల్ రూబా” సినిమా కంటెంట్ మీరు చూస్తున్నారు ఎంత రిచ్ గా ఉందో. హీరోయిన్స్ ఇద్దరూ మిమ్మల్ని కంటతడి పెట్టిస్తారు. వాళ్ల పర్ ఫార్మెన్స్ అంత బాగుంటుంది. దర్శకుడు విశ్వకరుణ్ కథ నెరేషన్ తో ఆకట్టుకుంటాడు. మాకు ఒక మంచి మూవీ చేశాడు. డీవోపీ డేనియల్, ప్రొడక్షన్ డిజైనర్ సుధీర్..మ్యూజిక్ చేసిన సామ్ సీఎస్ గారు.ఇలా టీమ్ అంతా చాలా కష్టపడ్డారు. నా ఫ్రెండ్స్ కొందరు ఈ ప్రాజెక్ట్ కోసం సపోర్ట్ చేశారు. వారందరికీ థ్యాంక్స్ చెబుతున్నా. ఈ నెల 14న హోలీ రోజున మా “దిల్ రూబా” సినిమా థియేటర్స్‌లో చూడండి. మీకు తప్పకుండా నచ్చుతుందని చెప్పగలను. అన్నారు.

# ‘బందీ’ సినిమాను ఆదరించిన ప్రేక్షకులకి థాంక్స్

విలక్షణ నటుడు ఆదిత్య ఓం బందీ అనే చిత్రంతో గత వారం ఆడియెన్స్‌ను పలకరించిన సంగతి తెలిసిందే.రఘు తిరుమల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని గల్లీ సినిమా బ్యానర్‌పై నిర్మించారు.



ఈ మూవీకి థియేటర్లో ఆడియెన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. బందీ మంచి విజయాన్ని సాధించడంతో చిత్రయూనిట్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జనరల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో..తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జనరల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ..లి ‘బందీ సినిమా అద్భుతంగా ఉంది. పర్యావరణాన్ని రక్షించాలనే ఉద్దేశంతో తీసిన ఈ చిత్రం అందరినీ ఆకట్టుకుంది. అందుకే ఈ సినిమాకు ఇంకా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. ఆదిత్య ఓం ఎంతో విలక్షణ నటుడు. యూపీ నుంచి ఇక్కడకు వచ్చి తన ప్యాషన్‌తో పని చేస్తున్నారు. బందీ విజువల్స్, కెమెరా వర్క్ అద్భుతంగా ఉంది. రఘు తిరుమల మంచి పాయింట్‌తో సినిమాను చేశారు. అందరినీ ఆకట్టుకున్న ఈ చిత్రం మరింత ముందుకు వెళ్లాలి. కమర్షియల్‌గా బందీ సినిమా ఆడటం ఆనందంగా ఉంది’ అని అన్నారు.

# విజయ్ కాదు ప్రభాస్... ప్లాన్ ఛేంజ్?

సినీ పరిశ్రమలో ఎక్కువగా ప్రయోగాలకు సిద్ధమయ్యే నిర్మాతల్లో ఒకరు దిల్‌రాజు. భారీ చిత్రాలను నిర్మించడంలో ఎప్పుడూ ఈయన ముందుంటారు. దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణతో కలిసి జటాయు అనే ఫాంటసీ అడ్వెంచర్ ప్రాజెక్ట్ ప్లాన్ చేశారు. దీనిని విజయ్ దేవరకొండతో పాన్ ఇండియా లెవెల్‌లో రూపొందించాలని, భారీ బడ్జెట్‌తో తెరకెక్కించాలని నిర్ణయించారు. స్టోరీ పరంగానే కాకుండా ఈ సినిమా గ్రాండ్ విజువల్స్, కొత్త కాన్సెప్ట్‌తో యూనిక్ సినిమాగా ఉండబోతుందనే టాక్ వినిపించింది. కానీ కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ ముందుకెళ్లలేదు. స్క్రిప్ట్ లెవెల్ నుంచే జటాయు పట్ల దిల్ రాజుకు పూర్తిగా సంతృప్తికి రాలేదని సమాచారం. మోహనకృష్ణ ఇంద్రగంటి కథా కథనాలను ఎంతో జాగ్రత్తగా డెవలప్ చేస్తున్నప్పటికీ, ఈ ప్రాజెక్ట్‌ను విజయవంతంగా నిలబెట్టే విధంగా స్క్రీన్‌ప్లే లేదనే అభిప్రాయంతో దిల్ రాజు వెనక్కి తగ్గారని టాక్.



స్క్రిప్ట్‌లో మరిన్ని మార్పులు చేయాలనుకుంటున్నా, కాంబినేషన్ ను నమ్మి అంత భారీ బడ్జెట్ పెట్టి రిస్క్ తీసుకోవడం సరైనదేనా అనే అనుమానాలు నిర్మాతలో మొదలయ్యాయి. అదే సమయంలో విజయ్ దేవరకొండ నటించిన లైగర్ భారీ స్థాయిలో ఫ్లాప్ అవ్వడం కూడా దిల్ రాజు నిర్ణయంపై ప్రభావం చూపింది. పాన్ ఇండియా రేంజ్‌లో వచ్చిన ఆ సినిమా పూర్తిగా విఫలమై, డిస్ట్రిబ్యూటర్లకు పెద్ద నష్టాన్ని మిగిల్చింది. దీంతో విజయ్ మీద అంత భారీ బడ్జెట్ పెట్టడం, ముఖ్యంగా ఒక ఫాంటసీ అడ్వెంచర్ తరహా సినిమాకు ఆయనని సెలెక్ట్ చేయడం సరైన నిర్ణయమా అనే డౌట్స్ నిర్మాతలో ఎక్కువయ్యాయి. దీంతో హీరోను మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. కేవలం హీరో మాత్రమే కాదు, డైరెక్టర్ ఎంపిక విషయంలోనూ దిల్ రాజు కొత్త ఆలోచనలో పడ్డారు. మోహనకృష్ణ ఇంద్రగంటి ఇప్పటి వరకు పెద్ద బడ్జెట్ సినిమాలు డీల్ చేయలేదు. ఆయన దర్శకత్వంలో వచ్చిన ‘వి’ కూడా మిక్స్‌డ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఓటీటీలో విడుదలైనా ఆ ప్రాజెక్ట్ మీద పెద్దగా హైప్ రాలేదు. దీంతో మోహనకృష్ణ దర్శకత్వంలో భారీ సినిమా ప్లాన్ చేయడం సేఫ్ కాదనే సలహాలు కూడా వచ్చాయట. ప్రస్తుతం దిల్ రాజు ఈ జటాయు ప్రాజెక్ట్‌ను పూర్తిగా కొత్త దారిలో తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. కొత్త దర్శకుడు, కొత్త రైటర్స్‌తో కథను మరింత కమర్షియల్‌గా, భారీగా తీర్చిదిద్దే పనిలో ఉన్నారని టాక్. దిల్ రాజు చాలా కాలంగా ప్రభాస్ తో సినిమా చేయాలని చూస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు జటాయు కథతో ప్రభాస్‌ను అప్రోచ్ చేసే యోచనలో ఉన్నాడని టాక్.

# యు.వి. క్రియేషన్స్‌లో శర్వా

చార్మింగ్ స్టార్ శర్వా తన 36వ మూవీ చ%హాస్త్రుతీఘు%36 లో స్కిల్డ్ మోటార్ సైకిల్ రేసర్ గా కనిపించబోతున్నారు. అభిలాష్ కంకర దర్శకత్వం లో ప్రతిష్టాత్మక యు.వి. క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ సినిమా షూటింగ్ ఫైనల్ స్టేజ్ కి చేరుకుంది. త్వరలోనే టైటిల్ ను లాంచ్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. శర్వాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, మేకర్స్ సినిమాలో అతని లుక్ ను రివిల్ చేస్తూ ఒక పోస్టర్ ను విడుదల చేశారు. టోర్న్ జీన్స్, స్టైలిష్ స్పోర్ట్స్ జాకెట్, షేడ్స్ ధరించి యమహా ఆర్.ఎక్స్-100 బైక్ పై కూర్చున్న శర్వా లుక్ అదిరిపోయింది. శర్వా కూల్ అండ్ ఎనర్జిటిక్ వైబ్ తో కనిపించిన ఈ లుక్ ఛరిస్మాటిక్ గా వుంది. వైవిధ్యమైన పాత్రలతో ఆకట్టుకునే శర్వా, ఈ చిత్రంలో మరో సవాలుతో కూడిన పాత్రను పోషిస్తున్నారు. ఈసారి, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆడ్రినలిన్ రష్‌ని ఇచ్చే స్టంట్స్ తో అదరగొట్టబోతున్నారు. ఈ చిత్రంలో మాళవిక నాయర్ కథానాయికగా నటించగా, బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి కీలక పాత్రలు పోషించారు. వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ హై-ఎనర్జీ చిత్రం మోటోక్రాస్ రేసింగ్ బ్యాక్ డ్రాప్ లో ఉండబోతోంది, మూడు తరాల నేపథ్యంలో ఒక కుటుంబం, ప్రేమ, కలలతో ముడిపడి 90%ం, 2000ం% ప్రారంభంలోని ఎక్సయిటింగ్ మోటోక్రాస్ బ్యాక్ డ్రాప్ లో ఉన్న అద్భుతమైన కథ.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**